# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :228 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 15-11-2024 | పేజీలు:4 వెల: 2.00


## అంబులెన్స్ బ్లాస్ట్..! తృటిలో ప్రాణాలతో బయటపడ్డ గర్భిణి

ముంబై:మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటు చేసుకున్నది. జల్గావ్ జిల్లాలో అంబులెన్స్ ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. ఆ తర్వాత ఆక్సిజన్ సిలిండర్ పేలిపోయింది. గర్భిణితో పాటు ఆమె కుటుంబం తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటన బుధవారం జరగ్గా.. ఆక్సిజన్ సిలిండర్ పేలుడు ధాటికి చుట్టుపక్కల ఉన్న ఇండ్ల అద్దాలు సైతం పగిలిపోయినట్లు తెలుస్తున్నది. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదని పోలీసు అధికారులు పేర్కొన్నారు.వివరాల్లోకి వెళితే.. జల్గావ్‌లోని దాదావాడి సమీపంలోని జాతీయ రహదారిపై అంబులెన్స్‌లో పేలుడు జరిగింది. ఓ గర్భిణితో పాటు కుటుంబీకులను ఎరండోల్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి జల్గావ్ జిల్లా హాస్పిటల్‌కు తరలిస్తున్న సమయంలో అంబులెన్స్‌లో మంటలు చెలరేగాయి. డ్రైవర్ ఇంజిన్‌లో నుంచి మంటలు రావడం గమనించి వెంటనే వాహనాన్ని నిలిపివేశాడు. ఆ తర్వాత వాహనంలో ఉన్న వారందరినీ దింపివేశాడు. ప్రమాదం తర్వాత పలువురు అక్కడికి చేరుకోగా.. దూరంగా ఉండాలంటూ అప్రమత్తం

## ఓటుకు నోటు ఈడీ కేసు.. విచారణకు సీఎం రేవంత్ గైర్హాజరు



హైదరాబాద్: ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మరోసారి విచారణకు గైర్హాజరయ్యారు. దీంతో వచ్చే నెల 16ను కేసు విచారణ వాయిదా పడింది. గురువారం విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు తదుపరి విచారణను వాయిదా వేసింది. విచారణకు సండ్ర వెంకట వీరయ్య, ఉదయ్ సింహా, మత్తయ్య, సెబాస్టియన్ హాజరు కాగా, సీఎం రేవంత్ రెడ్డి, వేం కృష్ణ కీర్తన్ గైర్హాజరయ్యారు. కాగా, గత నెల 16న జడ్జి లీవ్‌లో ఉండటంతో కోర్టు కేసును నేటికి వాయిదా వేసిన విషయం తెలిసిందే.2015 మే 31న ఓటుకు నోటు కేసులో అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి మరో ఎమ్మెల్యే స్టిఫెన్‌సన్‌కు నోట్ల కట్టలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయినట్టు అభియోగాలున్నాయి. దీనిపై ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. రేవంత్‌రెడ్డితోపాటు సెబాస్టియన్, ఉదయ్‌సింహ, సండ్ర వెంకటవీరయ్యతోపాటు రూ.50 లక్షలు సమకూర్చారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వేం కృష్ణకీర్తన్ తదితరులపై కేసు నమోదు చేసింది. ఈ కేసు విచారణ కొనసాగుతుండగానే ఓటు కు నోటు కేసులో మనీ లాండరింగ్ జరిగినట్టు గుర్తించిన ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా నాంపల్లిలోని ఈడీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది.అయితే, ఈడీ కోర్టు విచారణకు నిందితులు కొంతకాలంగా హాజరు కావడం లేదు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో మిగతా నిందితులు సైతం కోర్టుకు హాజరుకాకుండా, గైర్హాజరీ పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. దీనిని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. నిందితులు కోర్టుకు హాజరుకాకుండా దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నారంటూ మండిపడింది. మరోవైపు, ఏసీబీ నమోదుచేసిన ఓటుకు నోటు కేసు విచారణ కూడా నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో కొనసాగుతున్నది. ఈ కేసులో ఏ-1 నిందితుడిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారని, ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే

## అదేనా కేసీఆర్ ప్లాన్..?



హైదరాబాద్,అధికార కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య రాజకీయాలు తారాస్థాయికి చేరాయా? ఢీ అంటే ఢీ అంటున్నాయా? తెలంగాణ కాంగ్రెస్ చేసిన పోస్టు వెనుక అసలేం జరుగుతోంది? రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకు ప్లాన్ చేస్తున్నారా? రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు స్కెచ్ వేశారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంకా ఏడాది కూడా కాలేదు. కొత్త ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఎలా ఉంటున్నాయో తెలుసుకునేందుకు విపక్షాలు కొంత సమయం ఇస్తారు. కేంద్రమైనా, రాష్ట్రమైనా ఎక్కడైనా ఇది సహజమే.రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నుంచి బీఆర్ఎస్ ఒకటే కాన్సెప్ట్ పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. అధికార పార్టీ తీసుకున్న నిర్ణయాలపై బురద జల్లడమే పనిగా పెట్టుకుంది. ప్రభుత్వం తీసుకున్న ప్రతీ నిర్ణయాన్ని తప్పుబట్టే ప్రయత్నం చేసింది.. చేస్తోంది కూడా.సింపుల్‌గా చెప్పాలంటే అధికార పార్టీ నిర్ణయాన్ని ప్రతీది రాజకీయం చేయడం మొదలు పెట్టేసింది. బీఆర్ఎస్ చేస్తున్న రాజకీయాలు కాంగ్రెస్ నేతలు క్షుణ్ణంగా గమనిస్తున్నారు. ఈ క్రమంలో ఆ పార్టీలో ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించేందుకు కేసీఆర్ ప్లాన్ అని, అధికారులపై దాడిని కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు సమర్థిస్తున్నారని రాసుకొచ్చింది.బీఆర్ఎస్ నాయకులకు రైతులు, మహిళలు, నిరుద్యోగులంటూ ముసుగు వేసి, ధర్నాలు నిర్వహించి, దాడులు చేసి, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు విధ్వంసకర వ్యూహాలు అంటూ రాసుకొచ్చింది.తెలంగాణ కాంగ్రెస్ చేసిన ట్వీట్‌పై రాజకీయ వర్గాల్లో అప్పుడే చర్చ మొదలైంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లు అధికారంలో ఉంది బీఆర్ఎస్ పార్టీ. మొన్నటి ఎన్నికల్లో ఓడిపోవడాన్ని జీర్ణించుకోలేక పోతుందని అంటున్నారు.రాజకీయ ముసుగులో విధ్వంసానికి వ్యూహ రచన చేస్తోందన్నది కాంగ్రెస్ నేతల మాట. ఇందుకు ఉదాహరణే లగచర్ల దాడి ఘటనని పేర్కొంటున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మొదలు మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి సైతం దాడిని పక్కాగా ప్లాన్ చేశారని పదేపదే చెబుతున్నారు.భూసేకరణను రైతులు ఒప్పుకోలేక ఈ దాడికి పాల్పడ్డారన్నది బీఆర్ఎస్ నేతల మాట. అధికారులు ఇప్పటివరకు గుర్తించిన ఆధారాల మేరకు గుర్తించిన నిందితుల్లో 42 మందిలో 19 మందికి భూమి లేదు. దీనికి బీఆర్ఎస్ ఏం చెబుతుంది? మరికొందరి ఆధారాలు సేకరించే పనిలో పడ్డారు.రైతుల వద్దకు అధికారులకు వచ్చినప్పుడు వారి సమస్యలు చెప్పుకోవాలి. కలెక్టర్ వచ్చిన తర్వాత దాడులు చేయడం వెనుక కారణమిదేనని అంటున్నారు. ఘటనకు వారం ముందు జరిగిన ఫోన్ కాల్‌ను విశ్లేషించే పనిలో పడ్డారట పోలీసులు.జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బీఆర్ఎస్ చుట్టూనే ఈ కేసు వ్యవహారం తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ ఘటనకు సంబంధించి రాబోయే రోజుల్లో ఇంకెన్ని విషయాలు వెలుగులోకి వస్తాయో చూడాలి.

## ఎంపీ టికెట్ల ఆశచూపి వసూళ్లు.. రాష్ట్ర బీజేపీలో కొత్త చిచ్చు




హైదరాబాద్, రాష్ట్ర బీజేపీలో కొత్త చిచ్చు పుట్టింది. ఎమ్మెల్సీ టిక్కెట్ల కేటాయింపుపై రచ్చ ఢిల్లీకి చేరింది. దీంతో టిక్కెట్ల కేటాయింపు ఆగిపోయినట్టు ప్రచారం జరుగుతున్నది. లోక్‌సభ ఎన్నికల సమయంలో మల్కాజిగిరి, మెదక్ ఎంపీ సీట్లు ఇస్తామంటూ కొందరు వ్యాపారవేత్తల నుంచి ముగ్గురు కీలక నేతలు వసూళ్లకు పాల్పడినట్టు రాజకీయవర్గాల్లో చెప్పుకుంటున్నారు. కొంత నగదు రూపంలో, మరికొంత భూమి రూపంలో ముడుపులు తీసుకున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. భూములను బినామీల పేరుపై రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని సమాచారం.తీరా టిక్కెట్లను వేరేవారికి కేటాయించారు. దీంతో ఆ వ్యాపారవేత్తలు ముగ్గురు నేతలపై ఒత్తిడి పెంచారని తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారట. ఇప్పుడు ఎమ్మెల్సీ టిక్కెట్లను కేటాయించాలని సదరు వ్యాపారవేత్తలు ముగ్గురు నేతలపై ఒత్తిడి తెస్తున్నట్టు బీజేపీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఆ ముగ్గురు నేతలు కూడా తాము తీసుకున్న డబ్బులకు ప్రతిఫలం ఇచ్చేందుకు నానాతంటాలు పడుతున్నారని తెలుస్తున్నది. ఈ మొత్తం వ్యవహారానికి గతంలో బీజేపీలో రాష్ట్ర స్థాయిలో కీలక పదవిలో పనిచేసిన ఓ నాయకుడు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్టు సమాచారం.

### ఢిల్లీకి చేరిన పంచాయితీ

ఎంపీ ఎన్నికల్లో కూడా డబ్బులు ఇచ్చినవారికి, గెలిచే అవకాశం లేనివారికి టిక్కెట్లు కేటాయించారని బీజేపీలో కొందరు లీడర్లు గుర్రుగా ఉన్నట్టు తెలుస్తున్నది. పార్టీ కోసం కష్టపడ్డవారికి కనీసం ఎమ్మెల్సీ టిక్కెట్లు అయినా ఇవ్వాలని కొన్నాళ్లుగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. కానీ కొత్తగా తెరమీదికి వచ్చిన పేర్లు కమలదళంలో కొత్తచిక్కులకు కారణమయ్యాయి. పార్టీకి చెందిన సీనియర్లు ఈ విషయాన్ని ఢిల్లీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. ఢిల్లీ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ టిక్కెట్ల కేటాయింపును తాత్కాలికంగా పక్కన పెట్టినట్టు చర్చ నడుస్తున్నది. ఎవరెవరు ఎంతెంత తీసుకున్నారో తేల్చేందుకు అంతర్గత విచారణకు కూడా ఆదేశించినట్టు సమాచారం. ఈ పరిణామాలతో టికెట్లు ఎవరికి దకుతాయి? అనేదానిపై పార్టీలో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది.

## ప్రభుత్వంపై వ్యతిరేకత కొడంగల్ నుంచే ప్రారంభమైంది



హైదరాబాద్, నవంబర్ 14 : ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు ఇప్పుడు అనుభవిస్తున్నారని, రైతుల నుంచి బలవంతంగా ఇప్పుడు రేవంత్‌రెడ్డి భూములు గుంజుకుంటున్నాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. లగచర్ల కేసులో అరెస్టయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని హరీశ్‌రావు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ పగ ప్రతీకారంతో పట్నంను కుట్రపూరితంగా నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయించారని ఆరోపించారు. కొడంగల్ నుంచే ప్రజాపాలన మీద తిరుగుబాటు మొదలైందని.. ఈ అరెస్ట్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మీకు ఓటేస్తే మేలు జరుగుతుందనుకుంటే పాపానికి.. లగచర్ల గ్రామం భూములను గుంజుకోవడమే నువ్వు చేసే మేలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. ఎక్కడ ఏం జరిగినా బీఆర్ఎస్‌పై పెడుతున్నారన్నారు. నిరుద్యోగులు, రైతులు, పోలీసులు స్వచ్ఛందంగా ధర్నా చేస్తే అది బీఆర్ఎస్ చేయించిందని రేవంత్ అంటున్నారని.. రేవంత్ సొంత నియోజకవర్గంలో తమ భూముల కోసం గిరిజనులు పోరాటం చేస్తే అది కూడా బీఆర్ఎస్ చేసిందనే అంటున్నారన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే పోరాడడం ప్రతిపక్షాలుగా మా బాధ్యత అన్నారు. మమ్మల్ని అక్రమంగా కేసులు పెట్టాలనుకుంటున్నావేమో .. మాపై కోపం ఉంటే మమ్మల్ని అరెస్ట్ చేయండి.. కానీ అమాయక గిరిజన రైతులపై కేసులెలా పెడతారని సీఎంని ప్రశ్నించారు. వెంటనే గిరిజన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా ..? ప్రజాస్వామ్యమెక్కడుంది అంటూ నిలదీశారు. మల్లన్నసాగర్‌లో రేవంత్ రెండురోజులు నిరసన చేస్తే మేం అడ్డుకున్నమా.. ? అని ప్రశ్నించారు. అర్ధరాత్రి మహిళల చాతిమీద కాళ్లు పెట్టి అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఈ ప్రజల తిరుగుబాటు ఆగదని.. రేవంత్‌ని గద్దె దించే దాకా నిద్రపోమన్నారు. మా ప్రభుత్వంలో 14వేల ఎకరాలు ఫార్మాసిటీ కోసం సేకరించామని.. అక్కడెందుకు ఫార్మాసిటీ కట్టరని ప్రశ్నించారు. ఇందిరమ్మ ముసుగులో దళితుల, గిరిజనుల భూములు గుంజుకుంటున్నారని.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన ఇప్పుడు కనిపిస్తోందన్నారు. రైతుల భూములు గుంజుకోవడమే ఇందిరమ్మ పాలన అని నిలదీశారు. రేవంత్ పాలన అదానీ, తమ్ముళ్లు, అల్లుళ్ల కోసమేనని.. బీఆర్ఎస్ పార్టీ దళిత, గిరిజనుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. కేటీఆర్‌పై సైతం కుట్రలు చేస్తున్నారని.. ఆ రోజు మల్లన్నసాగర్‌లో నీ మీద కేసులు పెట్టినమా అంటూ సీఎం రేవంత్‌ను హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్దంగా వ్యవహరించామని.. నరేందర్ రెడ్డికి ఏ సంబంధం లేదన్నారు. రిమాండ్ రిపోర్ట్‌లో ఏముందో తెలియదని.. మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడానికి ఒక్క నిముషం ముందు ఒత్తిడి చేసి నరేందర్‌రెడ్డితో సంతకం చేయించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి బడాబాబులపై ప్రేమ ఉందన్నారు. నరేందర్‌రెడ్డి ధైర్యంగా ఉన్నారని.. ఆయనకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. ధర్మమే గెలుస్తుందని.. న్యాయస్థానంలో తమకు న్యాయం జరుగుతుందన్నారు. ఆయన నిర్దోషిగా బయటకు వస్తారన్నారు.

## ఏపీ డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు ఏకగ్రీవ ఎన్నిక



అమరావతి : ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత నాలుగురోజులుగా జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కూటమి ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్, విప్‌ల పేర్లను ప్రకటించింది.ఈ సందర్భంగా నిన్న డిప్యూటీ స్పీకర్ పదవికి రఘురామకృష్ణరాజు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పేరును మంత్రి నారా లోకేష, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ విప్ విష్ణుకుమార్‌రాజు ప్రతిపాదిం చారు.ఒకే ఒక నామినేషన్ రావడంతో డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు గురువారం శాసనసభలో ప్రకటించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉండి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు.గత వైసీపీ హయాంలో నరసాపురం లోక్‌సభ స్థానం నుంచి వైసీపీ పోటీగా గెలిచారు. అప్పటి సీఎం జగన్ విధానాలు నచ్చక పార్టీలోనే ఉంటూ పార్టీకి, పార్టీ అధ్యక్షుడికి వ్యతిరేకంగా దాదాపు మూడు సంవత్సరాల పాటు బాహటంగా విమర్శలు చేశారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ సర్కార్ రఘురామకృష్ణరాజుపై రాజద్రోహం కేసుపెట్టింది.

## బాబా సిద్ధిఖీ చనిపోయాడా లేదా అని కన్ఫాం చేసుకునేందుకు ఆస్పత్రిలో తిరిగిన షూటర్



ముంబై: మహారాష్ట్రలో బాబా సిద్ధిఖీ హత్య కేసులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. బాబా సిద్ధిఖీపై కాల్పులు జరిపిన తర్వాత షూటర్ శివ కుమార్ గౌతమ్ ఆసుపత్రికి వెళ్లి దాదాపు 30 నిమిషాల పాటు ఆసుపత్రి బయటే ఉన్నాడు.ముంబై క్రైం బ్రాంచ్ విచారణలో బాబా సిద్ధిఖీ హత్య కేసులో ప్రధాన షూటర్ శివకుమార్ గౌతమ్ ఒప్పుకున్నాడు. అక్టోబర్ 12న బాబా సిద్ధిఖీపై కాల్పులు జరిపిన తర్వాత, సిద్ధిఖీ చనిపోయాడా లేదా అని నిర్ధారించుకోవడానికి షూటర్ లీలావతి ఆసుపత్రికి వెళ్లినట్లు గౌతమ్ వెల్లడించారు.గౌతమ్ చాలా సేపు హాస్పిటల్ బయటే ఉన్నాడు. సంఘటనా స్థలంలోనే ఉండి సిద్ధిఖీ పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం సేకరించారు. కాల్పులు జరిపిన తర్వాత సిద్ధిఖీ పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవాలనుకుం టున్నారా? అతను ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడా లేక బతికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయా? సిద్ధిఖీ బతికే అవకాశం లేదని గుర్తించిన షూటర్ గౌతమ్ హాస్పిటల్ నుంచి రిక్షా తీసుకుని కుర్లా స్టేషన్‌కు వెళ్లాడు. ఆ తర్వాత మళ్లీ థానే వెళ్లేందుకు లోకల్ రైలు పట్టుకున్నాడు. థానే నుండి పూణే ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్నప్పుడు.. అతని మొబైల్‌కు బాబా సిద్ధిఖీ మరణ వార్త వచ్చింది.బాబా సిద్ధిఖీపై కాల్పులు జరిపిన తర్వాత షర్ట్ మార్చుకున్నానని నిందితుడు శివకుమార్ గౌతమ్ చెప్పాడు. దీని తర్వాత అతను నేరస్థలానికి తిరిగి వచ్చాడు. సుమారు 20 నిమిషాల పాటు జరిగిన తతంగం వీక్షించిన ఆయన ఆటోలో లీలావతి ఆసుపత్రికి వెళ్లారు. దాదాపు 30 నిమిషాల పాటు ఆసుపత్రిలోనే ఉండి సిద్ధిఖీ పరిస్థితిని పరిశీలించారు. కొంతకాలం తర్వాత బాబా సిద్ధిఖీ బతికే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని తెలియడంతో, అతను ఆసుపత్రి నుండి తిరిగి వచ్చాడు. నిందితుడు శివకుమార్ కూడా తదుపరి ప్రణాళికను పూర్తి చేయాల్సి ఉంది.బాబా సిద్ధిఖీ ఇక మనుగడ సాగించలేడని అతను గ్రహించినప్పుడు, తదుపరి ప్రణాళికను పూర్తి చేయడానికి ఫారినర్ వెంటనే ఆ స్థలాన్ని విడిచిపెట్టాడు. తన ప్రణాళిక ప్రకారం తాను, ధర్మరాజ్ కశ్యప్, గుర్మైల్ సింగ్ ఉజ్జయిని రైల్వే స్టేషన్‌లో కలవాల్సి ఉందని గౌతమ్ వెల్లడించాడు. బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడు అతన్ని వైష్ణో దేవి వద్దకు తీసుకెళ్లడానికి వెళ్తున్నాడు. అయితే ఘటనా స్థలంలో ఇద్దరు షూటర్లు పట్టుబడటంతో ప్లాన్ విఫలమైంది. షూటర్ గౌతమ్ మాట్లాడుతూ, పూణే నుండి బయలుదేరిన తర్వాత.. అతను ఉత్తరప్రదేశ్ వైపు వెళ్లే రైలులో ఎక్కాడు. అది మన్మాడ్, ఉజ్జయిని, ఝాన్సీ మీదుగా లక్నో చేరుకుంది. లక్నో నుండి ప్రభుత్వ బస్సులో బహ్రైచ్ చేరుకున్నాడు.

## మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన వైఎస్ షర్మిల...



అమరావతి, కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ట్విటర్ వేదికగా మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లుగా జగన్ తీరు ఉందంటూ తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఏపీ బడ్జెట్ పై జగన్ ప్రెస్ మీట్ ను ఉద్దేశిస్తూ షర్మిల మాట్లాడారు. బడ్జెట్ బాగోలేదని, రాష్ట్ర ప్రజలకు ఉపయోగం కాని బడ్జెట్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులం వైసీపీ కంటే ముందుగానే ప్రెస్ మీట్ పెట్టి చెప్పాం. మేము చెప్పిందే జగన్ మళ్లీ చెప్పారు. మీకు మాకు పెద్ద తేడా లేదు. వైసీపీ 38శాతం ఓట్లు వచ్చినా అసెంబ్లీకి వెళ్లనప్పుడు.. మీకుమాకు తేడా లేదని షర్మిల అన్నారు.38శాతం ఓటు షేర్ పెట్టుకొని అసెంబ్లీకిపోని వైసీపీని నిజానికి ఒక "ఇన్ సిగ్నిఫికెంట్"పార్టీగా మార్చింది జగన్ మోహన్ రెడ్డి అని, అసెంబ్లీలో అడుగు పెట్టలేని, ప్రజా సమస్యలకోసం సభల్లో పట్టుబట్టలేని, పాలకపక్షాన్ని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించలేని అసమర్థ వైసీపీ ఇవ్వాళ రాష్ట్రంలో అసలైన "ఇన్ సిగ్నిఫికెంట్ పార్టీ" అని షర్మిల విమర్శించారు. ప్రజలు ఓట్లు వేసింది ఇంట్లో కూర్చోడానికి కాదు.. సొంత మైకుల ముందు మాట్లాడటానికి కాదు.. అసెంబ్లీ మైకుల ముందు మాట్లాడమని. మీకు చిత్తశుద్ధి ఉంటే నిండు సభలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సభ దద్దరిల్లేలా చేయండి అంటూ జగన్ మోహన్ రెడ్డికి షర్మిల సవాల్ చేశారు.అసెంబ్లీకి వెళ్లి ప్రతిపక్షం కాకపోయినా 11 మందితో ప్రజాపక్షం అనిపించుకోండి. ఇప్పటికీ అసెంబ్లీకి వెళ్లే దమ్ము లేకుంటే రాజీనామా చేయండి, ఎన్నికలకు వెళ్లండి. అప్పుడు ఎవరు ఇన్ సిగ్నిఫికెంట్.. ఎవరు ఇంపార్టెంట్ అనేది తేలుతుంది. వైసీపీ ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలి.. లేదా దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి బడ్జెట్ మీద చర్చించాలని షర్మిల డిమాండ్ చేశారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయింపుపై నిలదీయండి అంటూ షర్మిల పేర్కొన్నారు.

## విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

సంగారెడ్డి,ఇంటిగ్రేటెడ్ బాలికల వసతిగృహం భవనం పై నుంకి దూకి ఓవిద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా నారాయఖేడ్‌లోని ఇంటిగ్రేటెడ్ బాలికల వసతిగృహంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మాధవి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన హాస్టల్ సిబ్బంది గాయపడిన మాధవిని చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ ఏరియా దవాఖానకు తరలించారు.


## సంపాదకీయం

శుక్రవారం 15-11-2024

# హామీలు నెరవేర్చండి!

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ ప్రజల ఆశలకు అనుగుణంగా లేదు. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూ.2.94 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్లో కీలక రంగాలకు కేటాయింపుల్లో కోత స్పష్టంగా కనిపిస్తోంది. సూపర్ సిక్స్ సహ ఎన్నికల హామీలను పునరావృతం చేయడం మినహా ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టత లేదు. రూ.43,402 కోట్లతో అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్దీ అదేదారి. మొత్తంగా%ూ% ఆదివాసీలు, దళితులు, మహిళలు, మైనారిటీల సంక్షేమానికి నామమాత్రంగానే నిధులు విదిల్చారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలుతోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో సరిపెట్టారు. మిగతా హామీల అమలుపై నిర్దిష్టత లేదు. 20 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు, రూ.3000 నిరుద్యోగ భృతిపై దాటవేశారు. 16,347 పోస్టుల భర్తీకి జారీ చేసిన మెగా డిఎస్సిని ప్రస్తావించిన ఆర్థిక మంత్రి ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్సి, జిఒ నెంబరు 3 పునరుద్ధరణ గురించి నోరుమెదపలేదు. ప్రతి రైతుకూ ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తామన్న అన్నదాత సుఖీభవ పరిస్థితీ అలానే ఉంది. రాష్ట్రవ్యాప్త పోరాటాల ద్వారా కౌలు రైతులు సాధించుకున్న కౌలు రైతు చట్టాన్ని గత సర్కారు నీరుగార్చడంతో లబ్ధిదారుల సంఖ్య ఘోరంగా పడిపోయింది. పంట రుణాలు, గిట్టుబాటు ధర, ఇన్పుట్ సబ్సిడీ, ప్రకృతి ప్రకోపానికి బలైనప్పుడు నష్టపరిహారం తదితర ప్రయోజనాలు కలగాలంటే ప్రస్తుత చట్టాన్ని సవరించాల్సిందే! ఎన్నికల హామీ మేరకు కౌలు రైతులు, రైతు సంఘాల అభిప్రాయాలకు అనుగుణంగా మార్పులు చేసి ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే కొత్త చట్టాన్ని ఆమోదించి, దాదాపు 25 లక్షలుగా ఉన్న కౌలు రైతులను ఆదుకోవడం కనీస ధర్మం. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం ప్రభుత్వ ప్రాధాన్యత అని చెప్పినా, నిర్వాసితులను పట్టించుకున్న పాపాన పోలేదు. జనాభా ప్రాతిపదికన ఆదివాసీలకు 6.59 శాతం నిధులు ఇవ్వాల్సి ఉండగా, కేటాయించింది రూ.7,557 కోట్లు అంటే 2.57 శాతం మాత్రమే. రాష్ట్రంలో 17 శాతంగా ఉన్న దళితులకు రూ.18,497 కోట్లు అంటే 6.28 శాతం మాత్రమే కేటాయించింది. గతంతో పోల్చినా%ూ% రూ.1507 కోట్లు తగ్గాయి.ఆకాశంలో సగం%ూ% అవకాశాల్లో సగంగా ఉండాల్సిన మహిళలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడంపై చూపే ఆత్రం పథకాల అమలులో కానరావడం లేదు. 19 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 చొప్పున అందిస్తామన్న 'మహాశక్తి' జాడే లేదు. తల్లికి వందనం పథకం కింద విద్యార్థికి రూ.15 వేలు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు 80 లక్షల మంది తల్లులకు చెల్లించేందుకు రూ.10 వేల కోట్లకుపైగా కేటాయించాల్సి ఉండగా, విదిల్చింది రూ.2,491 కోట్లే! బాలబాలికలకు, బాలింతలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు పెండింగ్‌లో ఉన్న వేతన పెంపు గురించి ఎక్కడా ప్రస్తావించ లేదు. కార్మికులు, స్కీమ్ వర్కర్ల వేతన పెంపు, సామాజిక భద్రత ఊసే లేదు. మాటిచ్చినట్టుగా విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోగా వేల కోట్ల ట్రూఅప్ భారం మోపుతున్నారు. 59.81 లక్షల స్మార్ట్ మీటర్ కనెక్షన్లు బిగిస్తామనడం గతంలో టిడిపి విమర్శించినట్టు అదానీ, షిరిడిసాయి ఎలక్ట్రికల్ కంపెనీలకు దోచిపెట్టడమే.ఇటీవల కాలంలో తరచూ సంభవిస్తున్న తాగునీటి కాలుష్యం, ఆకస్మిక భారీ వర్షాలతో నీట మునగడం వంటి ఘటనల గురించి ప్రస్తావన కానీ, పరిష్కారం కానీ లేనే లేదు. కార్మికులు, సామాజిక భద్రత వంటి అంశాల జాడే లేదు. అమరావతి రాజధాని నిర్మాణానికి అంతర్జాతీయ ఫైనాన్స్ సంస్థల నుంచి కేంద్రం ఇప్పిస్తామన్న రూ.15 వేల కోట్లు గ్రాంటో? రుణమో? తేల్చలేదు. కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం 30 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, విద్యారంగానికి కేటాయించింది 9.8 శాతం నిధులే. నాడు-నేడు పనుల పూర్తికి, ఉద్యోగ, ఉపాధ్యాయ ఆర్థిక బకాయిలు, 12వ పిఆర్సికి సంబంధించిన అంశాల ప్రస్తావనే లేదు. రాష్ట్రంలో ప్రతి పౌరుడిపై లక్షా 44 వేల రూపాయల పడిఉన్న ప్రభుత్వం ఈ బడ్జెట్లో మరో రూ.68,743 కోట్ల భారాన్ని మోపడం అన్యాయం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి సర్కారు అమలు చేస్తుందని జనం ఎదురుచూస్తున్నారు కనక వాటిని నెరవేర్చేందుకు పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలి.

# రాజకీయ అస్థిరతే జార్ఖండ్‌కు శాపం



జార్ఖండ్ ,కొత్త సహస్రాబ్ది తొలి సంవత్సరంలో సరికొత్త రాష్ట్రంగా అవతరించిన జార?ండ్ మరోసారి శాసనసభ ఎన్నికలకు సిద్ధమైంది. రెండు విడతలుగా జరిగే ఎన్నికల్లో తొలి దఫా పోలింగ్‌కు బుధవారం తెర లేవనున్నది. ఐదేళ్ల క్రితం చేజారిన అధికారాన్ని తిరిగి చేజిక్కించుకునేందుకు ఎన్‌డిఎ, అధికారాన్ని నిలబెట్టుకునేందుకు జార?ండ్ ముక్తిమోర్చా హోరాహోరీ పోరాడుతున్నాయి. ఈసారి జార?ండ్‌లో పరిస్థితి కాస్త భిన్నంగా కనబడుతోంది. మొన్నటి లోక్ సభ ఎన్నికల్లో ఒక్క సీటూ గెలవకపోయినా ప్రధాన పార్టీలకు జార?ండ్ భాషా ఖటియాన్ సంఘర్షసమితి ముచ్చెమటలు పోయించింది. ఎనిమిది స్థానాల్లో పోటీ చేయగా, ఆరు స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు మూడో స్థానంలో నిలబడటం ప్రధాన రాజకీయ పక్షాలను ఆశ్చర్యానికి గురిచేసింది. విద్యావంతుడు, విద్యార్థి నాయకుడు అయిన శ్రీరామ్ మహతో ఇప్పుడు జార?ండ్ లోక్ తాంత్రిక్ క్రాంతికారి మోర్చా పార్టీని ఏర్పాటు చేసి, అభ్యర్థులను ఎన్నికల బరిలోకి దింపారు.రాష్ట్రంలో గిరిజనుల తర్వాత జనాభాలో 15 శాతానికి పైగా ఉన్న కుర్మీ కులస్థులకు ప్రాతినిధ్యం వహిస్తున్న మహతో భాష నివాసం, ఉద్యోగాలు వంటి స్థానిక అంశాలను ప్రస్తావిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. మహతో పార్టీ ఎవరి ఓట్లను చీలుస్తుందోనని రెండు కూటములూ ఆందోళన చెందుతున్నాయి. నెల రోజులపాటు నువ్వా నేనా అన్నరీతిలో సాగిన ప్రచారపర్వంలో బిజెపి తరఫున ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా, 'ఇండియా' కూటమి తరఫున రాహుల్ గాంధీ, ఖర్గే వంటి అగ్రనేతలు వీలైనన్ని హామీలు గుప్పించి, ఓటర్లకు గాలం వేసేందుకు ప్రయత్నించారు. అమిత్ షా ఒక అడుగు ముందుకువేసి, ఎన్‌డిఎ గెలిస్తే జార?ండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమలు చేస్తామనడం గమనార్హం. లోక్‌సభ ఎన్నికల్లో ఎస్‌టి నియోజకవర్గాల్లో బిజెపి ఓటమి చవిచూసిన నేపథ్యంలో ఆదివాసీల ఓట్లను సాధించే దిశగా ఆ పార్టీ నేతలు పడరాని పాట్లు పడుతున్నారు.బంగ్లా చొరబాటుదారులకు జెఎంఎం ఆశ్రయమిస్తూ రాష్ట్రాన్ని ధర్మసత్రంగా మార్చేస్తోందని, తాము అధికారంలోకి వస్తే చొరబాటుదారులు లాక్కున్న భూములను స్వాధీనం చేసుకుని ఆదివాసీలకు అప్పజెబుతామని నమ్మబలకడం ద్వారా గిరిజనుల ఓట్లను గంపగుత్తగా పొందేందుకు కమలనాథులు వేసిన ఎత్తుగడ ఎంతవరకూ ఫలిస్తుందో వేచిచూడాల్సిందే. ముఖ్యమంత్రి సోరెన్ జైలుకు వెళ్లాక అధికార పగ్గాలు చేపట్టిన చంపై సోరెన్‌కు బిజెపి గాలం వేసి తమ పార్టీలో చేర్చుకోవడం కూడా గిరిజనుల ఓట్ల కోసమే. ఆదివాసీలలో చంపైకి గల పలుకుబడితో జెఎంఎం ఓట్లకు గండి కొట్టాలన్నది బిజెపి ఎత్తుగడ. జార?ండ్‌లో మహిళా జనాభా కూడా తక్కువేం కాదు. ప్రస్తుత శాసనసభలో 81 స్థానాల్లో 10 చోట్ల మహిళలు అధికారంలో ఉన్నారు. జీవనోపాధి వెతుక్కుంటూ యువకులు ఇతర రాష్ట్రాలకు వలసపోవడంతో మహిళల ఓట్లే అధిక సంఖ్యలో పోలయ్యే అవకాశం ఉంది. దీనిని పసిగట్టిన బిజెపి, జెఎంఎం నేతలు మహిళల కోసం తమ మేనిఫెస్టోల్లో అనేక వరాలు కుమ్మరించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మహిళల ఖాతాలో నెలకు వెయ్యి రూపాయలు జమ అయ్యేలా 'మయ్యా సమ్మాన్' పథకాన్ని అమలు చేస్తున్నారు. తాము గెలిస్తే ఈ మొత్తాన్ని రూ. 2100కు పెంచుతామని బిజెపి, రూ. 2500కు పెంచుతామని జెఎంఎం హామీ ఇస్తున్నాయి.మనీలాండరింగ్ కేసులో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అరెస్టు కావడం తమకు కలసివస్తుందని బిజెపి పెద్దలు భావిస్తుండగా, అన్యాయంగా తనను అరెస్టు చేశారని చెబుతూ సానుభూతి పొందేందుకు సోరెన్ ప్రయత్నిస్తున్నారు. రాజకీయాలే పరమావధిగా భావిస్తూ, ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని విస్మరిస్తున్న నేతల పుణ్యమాని జార?ండ్ ఇప్పటికీ వెనుకబడే ఉంది. మానవాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పరిపాలన వంటి అంశాలలో దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే అట్టడుగున ఉంది. అపారమైన ఖనిజ సంపద ఉన్నా, దానిని వినియోగించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న పట్టుదల రాజకీయ నేతల్లో కొరవడిన కారణంగా రాష్ట్రాభివృద్ధి నానాటికీ తీసికట్టు నాగంభొట్లు చందంగా మారింది. అధికారం కోసం పార్టీల మధ్య కొట్లాటలు, రాజకీయ నాయకుల అవినీతి శాపంగా పరిణమించాయి. ఈ నేపథ్యంలో రాజకీయ సుస్థిరతను నెలకొల్పడంతోపాటు రాష్ట్రాన్ని ప్రగతిబాటలో నడిపించగల నేతలకు ఓటర్లు పట్టం గడితే రాష్ట్రం కొంత వరకూ తెరిపినపడే అవకాశం ఉంటుంది.

# ఢిల్లీలో బాంబ్ పేల్చిన సీఎం రేవంత్...

హైదరాబాద్,ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు సహకరిస్తే ఏడాది కాలంలోనే కాంగ్రెస్? నుంచి ప్రధాని వచ్చే అవకాశం ఉందని సీఎం రేవంత్? అన్నారు. ఢిల్లీలో మీడియాతో జరిగిన చిట్?చాట్?లో పలు అంశాలను షేర్? చేసుకున్నారు. రాపిడ్? క్వశ్చన్స్?కి అదే స్థాయిలో రేవంత్? సమాధానాలిచ్చారు. థింక్? గ్లోబల్?.. వర్క్? లోకల్? అనే మాదిరిగా అధికారుల పనితీరు ఉండాలి.. అంతేకానీ ప్రతి దానికి సీఎం దగ్గరకు ఫైల్? తీసుకువచ్చే విధానం ఉండొదన్నారు. ఇక.. పవర్ షేరింగ్.. ప్రాఫిట్ షేరింగ్ గురించి ఇతర రాష్ట్రాల కాంగ్రెస్ యూనిట్లు తెలంగాణ కాంగ్రెస్ నుంచి నేర్చుకోవాలని, కులగణన తెలంగాణ కాంగ్రెస్ నుంచి నేషనల్ కాంగ్రెస్ యూనిట్ తెలుసుకోవాలన్నారు. రాష్ట్రాలు విభజించాల్సిన అవసరం లేదని, చేయాలనుకుంటే ఉత్తరప్రదేశ్‌ను మూడుగా స్టేట్స్?గా చేయొచ్చన్నారు.. అక్కడ 80 ఎంపీ సీట్లున్నాయి. చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అవుతుందని వ్యాఖ్యానించారు. "ఇక.. చిన్న, చిన్న అంశాలకే ఉదాహారణకు మరమ్మతులకు సంబంధించి ?20 వేల ఫైల్ నా దగ్గరకు వస్తోంది. ప్రభుత్వ వ్యవస్థలో ఇది మారాలి.. థింక్ గ్లోబల్.. యాక్ట్ లోకల్.. దాని ప్రకారం గ్లోకల్ కావాలి. అమితాబ్ బచ్చన్, షారూఖ్ ఖాన్, విరాట్ కోహ్లీ.. దీపికా పదుకొణెను చూడ్డానికి ప్రజలు వస్తారు. కానీ, వారిని చూసి ఓట్లు వేయరు.. ఓట్లు వేసే వారు వేరే ఉంటారు"అని సీఎం రేవంత్? స్పష్టం చేశారు.

అభివృద్ధి అంతా కాంగ్రెస్? హయాంలోనే..

మా రాజకీయ వ్యవస్థ గురించి చెబుతున్నా. తొలుత రాజీవ్ గాంధీ ప్రోత్సాహంతో ఎన్.జనార్దన్ రెడ్డి హైటెక్ సిటీకి చొరవ చూపారు. చంద్రబాబు హైటెక్ సిటీని.. ఐటీ కంపెనీలను అభివృద్ధి చేశారు. రాజశేఖర్ రెడ్డి అవుటర్ రింగు రోడ్డు.. ఎయిర్‌పోర్ట్.. ఐటీ, ఫార్మాలను ప్రోత్సహించారు. ప్రతి ఒక్కరూ వాటిని కొనసాగించారు. కేసీఆర్, కేటీఆర్ ఎంతో కొంత చేస్తే వాటిని కొనసాగించడానికి నాకు ఇబ్బంది లేదు. మాకు రాజకీయంగా విభేదాలు ఉండొచ్చు.. డెవలప్‌మెంట్‌లో విభేదాలు లేవు. మూసీ పునరుజ్జీవనం అనేది తెలంగాణకు జీవనరేఖ. మూసీ, ఈసా, గోదావరి, కృష్ణాను అనుసంధానించే వ్యవస్థ.. మేం ప్రపంచంతో పోటీ పడుతున్నాం.. ఇప్పటికే 11 నెలలు పూర్తయ్యాయి.. మరో తొమ్మిది సంవత్సరాల్లో అన్ని పూర్తి చేస్తాం.. రాష్ట్రంలో 1994 నుంచి 2004 వరకు.. టీడీపీ 2004 నుంచి 2014 వరకు వైఎస్సార్ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ ప్రభుత్వం అంతా రెండుసార్లు వచ్చారు.. మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. వాటన్నింటిని పూర్తి చేస్తాం.

ఐస్?, నైస్? ఫార్ములాతో మోదీ..

మోదీ ఐస్..నైస్ ఫార్ములాతో ఉన్నారు.. ఐస్ అంటే ఇన్‌కంట్యాక్స్.. సీబీఐ..ఈడీ.. నైస్ అంటే నార్కొటిక్స్.. ఇన్‌కంట్యాక్స్.. సీబీఐ.. ఈడీ%ూ% మోదీ ఫార్ములా గుజరాత్.. నాన్ గుజరాత్‌నే.. ఆట నిబంధనలు మారాలంటున్నా.. మోదీ, బీజేపీ ఆట నిబంధనలు మార్చారు.. సిద్ధాంతపరమైన ఎన్నికలు పోయాయి.. రైట్.. లెఫ్ట్.. సోషలిజం ఎటుపోయాయి.. హిందూయిజం అంటే ఇతర మతాలను వ్యతిరేకించడం కాదు. హిందూయిజం అంటే అందరినీ కలుపుకొని పోవడం.. ప్రతి వైరస్‌కు కొంత కాలానికి ఔషధం వస్తుంది. మోదీ వైరస్‌కు మేం ఔషధం తయారు చేస్తాం.. కొవిడ్ వచ్చి పోయింది.. కొన్ని రాష్ట్రాల్లో ముందుగా మార్పు వస్తుంది.. కొన్నింటిలో లేటుగా వస్తుంది..

వాళ్లకు మేలు చేస్తే తప్పుగా ప్రచారం..

మోదీ కేబినెట్‌లో ఒక్క ముస్లిం అయినా ఉన్నారా? 15 శాతం జనాభా ఉన్న వారికి ఒక్క కుర్చీ ఇవ్వరా? మేం ఒక్కటో రెండో పదవులిస్తే వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. ముస్లింలకు కాంగ్రెస్ అన్నీ చేస్తుందని ప్రచారం చేస్తున్నారు. ముస్లింలు, క్రిస్టియన్లు ఈ దేశ జనాభా కారా? భాగస్వాములు కారా? స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనలేదా? ఇప్పుడు నేను ఒక్క మాట మాట్లాడితే రేపు సోషల్ మీడియాలో రేవంత్ రెడ్డి ముస్లిం, క్రిస్టియన్లకు సీట్లు ఇవ్వమన్నాడు. ఆయన హిందువులకు వ్యతిరేకం అని ప్రచారం చేస్తారు. ఇది ఎక్కువ రోజులు నడవదు.

గుజరాత్? మోడల్?కు మేమే ప్రత్యామ్నాయం..

తెలుగు ప్రజలు ఐటీ, ఫార్మాలో ప్రసిద్ధులు. ఔషధ ఉత్పత్తిలో 35 శాతం తెలంగాణ, హైదరాబాద్ చేస్తోంది. ఇప్పుడు మేం టూరిజం, మౌలిక వసతులపై దృష్టి పెడుతున్నాం. తెలంగాణను నెం1 గా మార్చాలనుకుంటున్నాం. అందుకే మౌలిక వసతులు సృష్టిస్తున్నాం.. తెలంగాణ రైజింగ్. ఇది గుజరాత్ మోడల్‌కు



ప్రత్యామ్నాయం.. మేం అందరికీ అవకాశాలు ఇస్తాం.

కేసీఆర్? భేష్?.. రాజకీయంగా వేరే..

కాంగ్రెస్‌లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాంగ్రెస్ అధ్యక్షుడు కాగలరు. ఖర్గే అందుకు ఉదాహారణ.. రైతు బిడ్డ ముఖ్యమంత్రి కాగలడు.. అది రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. దేశ రాజకీయాలు నాశనం అయ్యాయంటే ఎలా.. వాటిని బాగు చేయాలి. ఏదైనా మన మైండ్ సెట్‌లో ఉంటుంది. యువత బాధ్యత తీసుకోవాలి. ఎన్నికల రోజు హాలి డే గా తీసుకొనే వారికి ప్రశ్నించే హక్కు లేదు. అంతా యువత చేతిలో ఉంది. నేను పది నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చా. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేదు. మేం ?18 వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేశాం.. నేను రాజకీయాల్లో కొంత చేయడానికి వచ్చా.. 18 ఏళ్లలో ఎటువంటి అనుభవం లేకుండా ముఖ్యమంత్రి అయ్యా..

-టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు సహకరిస్తే ఏడాదిలోనే కాంగ్రెస్ నుంచి ప్రధానమంత్రి వస్తారు..

- బీజేపీ సాధించింది ఏం లేదు.. 96 శాతం హిందువులున్న హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలిచింది.

-హర్యానాలో కాంగ్రెస్ ఓటమికి కొన్ని కారణాలు ఉండొచ్చు.

-కశ్మీర్‌లో శాంతియుత వాతావరణం కావాలనే అక్కడి ప్రజలు బీజేపీని ఓడించారు.

-తెలంగాణ ప్రజలు ఆలోచించి ఓటు వేశారు. తెలంగాణ అంటేనే సామాజిక న్యాయానికి, పోరాటాలకు మారు పేరు..

- భద్రాచలంలో రామమందిరం ఉంది. అది మాకు గర్వకారణం.. మోదీ, అమిత్ షా వచ్చి భద్రాచలం దర్శించుకుంటే నేను అయోధ్య మందిరం వెళ్లి దర్శించుకుంటా..

- ఏపీ, తెలంగాణ మధ్య సాగు నీరు.. ఇతర రాష్ట్ర విభజన సమస్యలున్నాయి.. మేం వాటిని పరిష్కరించుకోవాలనుకుంటున్నాం. ప్రపంచంలో ఐటీ, ఫార్మాలో మేం ఉన్నాం.. మా సమస్యలపై ఇక్కడ పంచాయతీ పెట్టాలనుకోవడం లేదు.

-ఏబీవీపీ కమిట్‌మెంట్ ఫర్ ద నేషన్.. టీడీపీ కమిట్‌మెంట్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్.. కాంగ్రెస్ సోషల్ జస్టిస్.. వాటితోనే ఇక్కడికి వచ్చా..

-పవర్ షేరింగ్.. ప్రాఫిట్ షేరింగ్ ఇతర రాష్ట్రాల కాంగ్రెస్ యూనిట్లు తెలంగాణ కాంగ్రెస్ నుంచి నేర్చుకోవాలి..

- కుల గణన తెలంగాణ కాంగ్రెస్ నుంచి నేషనల్ కాంగ్రెస్ యూనిట్ తెలుసుకోవాలి.

-రాష్ట్రాలు విభజించాల్సిన అవసరం లేదు.. చేయాలనుకుంటే ఉత్తరప్రదేశ్‌ను మూడుగా చేయొచ్చు.. = 80 ఎంపీ సీట్లున్నాయి. చిన్న రాష్ట్రాలతో అభివృద్ధి, సంక్షేమం సాధ్యం.

-చిన్న, చిన్న అంశాలకే ఉదాహారణకు మరమ్మతులకు సంబంధించి ?20 వేల ఫైల్ నా దగ్గరకు వస్తోంది.. ప్రభుత్వ వ్యవస్థలో ఇది మారాలి.. థింక్ గ్లోబల్.. యాక్ట్ లోకల్.. దాని ప్రకారం గ్లోకల్ కావాలి%ూ

-హార్డ్ వర్క్ స్వభావం వలనే పెద్ద పెద్ద ఇన్ ఫ్రా కంపెనీలు హైదరాబాద్ వస్తున్నాయి..

-అమితాబ్ బచ్చన్, షారూఖ్ ఖాన్, విరాట్ కోహ్లీ.. దీపికా పదుకొణ్ ను చూడడానికి ప్రజలు వస్తారు. ఓట్లు వేయరు.. ఓట్లు వేసే వారు వేరు..

# మణిపూర్‌లో చల్లారని హింస

ఇంఫాల్,మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగడం ఆందోళన కలిగించే అంశం. గత ఏడాదిగా మణిపూర్ ఆందోళనలు కొలిక్కి రావడం లేదు. ఈ క్రమంలో తాజా ఘటనల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించినట్లు అధికారులు తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని, భద్రతా అధికారులు తెలిపారు. మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాలో భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 11 మంది సాయుధ గ్రూపు సభ్యులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన తర్వాత, ఇంఫాల్‌లోయలో పలు ప్రాంతాల్లో హింసాకాండ చెలరేగిందని, ఇరు వర్గాలకు చెందిన సాయుధ సమూహాలు ఎదురు కాల్పులకు పాల్పడ్డాయని పోలీసులు తెలిపారు. సోమవారం సాయంత్రం ఇంఫాల్ పశ్చిమ, ఇంఫాల్ తూర్పు జిల్లాల్లో వివిధ గ్రామాల నుండి హింసాత్మక ఘర్షణలు నమోదయ్యాయని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిషేధాజ్ఞలు విధించినట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. అదే సమయంలో తప్పిపోయిన వ్యక్తుల జాడ కోసం ఆపరేషన్ ప్రారంభించినట్లు పేర్కొంది. ఎన్‌కౌటర్‌లో మరణించినవారంతా కుకీ తెగకు చెందినవారని స్థానిక మీడియా వెల్లడించింది. కుకీల హత్యకు నిరసనగా కొండిపాంతాల్లోని ఆ తెగ మెజారిటీగా ఉండే ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 5.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు బంద్‌కు పిలుపునిచ్చింది.

## బీజేపీ,కాంగ్రెస్ పోటాపోటీ..

ముంబై:మహారాష్ట్రలో పార్టీల మధ్య పోరు నువ్వానేనా అన్నట్లుగా సాగుతోంది. రాష్ట్రంలో ఎన్నికల పర్వం తుదిఘట్టానికి చేరింది. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల నవంబర్ 20న ఎన్నికలు జరగనున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలోని 75 స్థానాలపైనే ప్రధాన పార్టీలు కన్నేశాయి. ఇంతకీ ఆ స్థానాలేంటి..? వాటినే పార్టీలు ఎందుకు టార్గెట్ చేశాయి..?మహారాష్ట్రలో ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. గెలుపు సాధించాలనే లక్ష్యంతో ప్రధాన పార్టీలు దూసుకుపోతున్నాయి. ఇక కోప్రి-పచ్‌పఖాడీ నుంచి సీఎం ఏక్‌నాథ్ షిండే నామినేషన్ దాఖలు చేశారు. షిండేపై ఉద్ధవ్ వర్గం నుంచి కేదార్ డిఘే పోటీ చేస్తున్నారు. బారామతి అసెంబ్లీ స్థానం నుంచి డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నామినేషన్ వేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇదే బారామతి నుంచి మాజీ సీఎం శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ పోటీ పడ్డారు. ఆ పోరులో సుప్రియా సూలే విజయం సాధించారు. ఇప్పుడు అజిత్ పవార్‌కు పోటీగా ఆయన తమ్ముడి కుమారుడు యుగేంద్ర పవార్‌ను బరిలోకి దింపారు. దీంతో బారామతి నియోజకవర్గం నుంచి మరోసారి కుటుంబ పోరుకు సిద్ధమైంది.లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్డీఏ, ఇండియా కూటములు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ మహారాష్ట్ర ఎన్నికలని చెప్పొచ్చు. అందుకే.. మహారాష్ట్రలో భారీ విజయం సాధించి.. ప్రజల మద్దతు తమకే ఉందని చాటిచెప్పేందుకు పార్టీలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా బీజేపీ, శివసేన, ఎన్సీపీతో కూడిన మహాయుతి అదే ప్రయత్నం చేస్తోంది. మరోవైపు.. పార్టీల్లో చీలికలతో కోల్పోయిన అధికారాన్ని తిరిగి సాధించేందుకు కాంగ్రెస్, శివసేన (ఉద్ధవ్), ఎన్సీపీల కూటమి మహావికాస్ అఘాడీ ఉవ్విళ్లూరుతోంది. ఇదే క్రమంలో రాష్ట్రంలోని 75 స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీ కనిపిస్తోంది.2019లో ముంబయిలో 12 చోట్ల బీజేపీ, కాంగ్రెస్ తలపడగా.. ఇందులో ఒకటి మాత్రమే కాంగ్రెస్ గెలచుకుంది. ఆ ఎన్నికల్లో బీజేపీ, శివసేన కలిసి పనిచేశాయి. ఈసారి అదే శివసేన ఉద్ధవ్ వర్గం కాంగ్రెస్‌తో కలిసి ఉంది. దీంతో ఏ పార్టీకి ఏ మేరకు ఫలితాలు వస్తాయో తెలియకుండా ఉంది. అలాగే.. ఉత్తర మహారాష్ట్రలో గత ఎన్నికల్లో రెండు పార్టీలు 6 సీట్లలో తలపడ్డాయి. కాంగ్రెస్ రెండు చోట్ల మాత్రమే విజయం సాధించింది. ఇక మరాఠ్వాడాలో ఇరు పార్టీలు 10 సీట్లలో తలపడగా.. కాంగ్రెస్‌కు మూడు స్థానాలు దక్కాయి. పశ్చిమ మహారాష్ట్రలో 7 సీట్లలో తలపడితే కాంగ్రెస్ రెండు స్థానాల్లో గెలిచింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ నేరుగా 66 స్థానాల్లో పోటీలో పాల్గొంటే.. బీజేపీ 50, కాంగ్రెస్ 16 స్థానాల్లో మాత్రమే గెలుపొందింది.మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అయితే.. వీటిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు గట్టిగా తలపడుతున్నవి 75 సీట్లలోనే. ఇవి కూడా విదర్భ, పశ్చిమ మహారాష్ట్ర, కొంకణ్‌లలోనే అధికంగా ఉన్నాయి. ఒక్క విదర్భలోనే 47 చోట్ల బీజేపీతో కాంగ్రెస్ తలపడుతోంది. ఎంవీఏ కూటమితో పశ్చిమ మహారాష్ట్రలో 32 చోట్ల.. ఉత్తర మహారాష్ట్రలో 17 చోట్ల, మరాఠ్వాడాలో 19 చోట్ల, కొంకణ్‌లో 33 చోట్ల పోటీ పడుతున్నది. మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో ముఖ్యస్థానాలను టార్గెట్ చేసిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఏ మేరకు సక్సెస్ అవుతాయో చూడాలి!

చేపట్టారు. మూడు బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కాగా, దాడికి పాల్పడింది. సెల్‌ఫోన్స్ దొంగలించే ముఠా అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు.

# శ్రీవారి ఆలయంలో కైశిక ద్వాదశి వేడుకలు

తిరుమల,కైశిక ద్వాదశి పర్వదినం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం కైశిక ద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా వేకువఝామున 4.30 నుంచి 5.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారని వివరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను బంగారువాకిలి చెంత వేంచేపు చేసి అర్చకులు పురాణ పఠనంతో కైశిక ద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నజీయర్‌స్వామి, టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. శ్రీవారికి హుండీకి రూ. 3.81 కోట్లు ఆదాయంతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. స్వామివారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 23 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని వివరించారు. నిన్న స్వామివారిని 61,446 మంది దర్శించుకోగా 21,374 తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 3.81 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు.

## తిరుమలలో సామాన్యుల దర్శనం కోసం చర్యలు

తిరుమల,తిరుమలలో భక్తులకు సులభ దర్శనం కోసం అధికారులు కృషి చేస్తున్నారు. దర్శనం కోసం నేరుగా వచ్చే భక్తులకు వేంకటేశ్వరుడి దర్శన టికెట్ల కేటాయింపు పక్రియను మరింత సులభతరం చేసినట్లు టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు. గోకులం సమావేశ మందిరం వెనుక వైపు దర్శన టికెట్ల నూతన కౌంటర్ ను ఆయన బుధవారం ఉదయం ప్రారంభించారు. కౌంటర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వయంగా యాత్రికుల వద్ద వివరాలు తీసుకుని మొదటి టికెట్ ను కేటాయించారు.

# శాసనమండలి నుంచి వైసీపీ ఎమ్మెల్సీలు వాకౌట్

అమరావతి, ఏపీలోని విశాఖపట్నం జిల్లాలో డయేరియాతో మరణాలు జరిగితే అసలు మరణాలే లేవంటూ శాసన మండలి సమావేశంలో మంత్రి పేర్కొనడాన్ని నిరసిస్తూ శాసనమండలి నుంచి వైసీపీ ఎమ్మెల్సీలు బుధవారం వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో మండలి ప్రతిపక్ష వైసీపీ నేత , మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ డయేరియా కేసుల గురించి ప్రశ్నోత్తరాల సమయంలో సమస్యను లేవనెత్తారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ సమాధానమిస్తూ డయేరియాతో ఎవరూ చనిపోలేదని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ గుర్ల గ్రామంలో డయేరియాతో 200 మంది బాధితులు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందగా పదుల సంఖ్యలో చనిపోయరాని ఆరోపించారు. అధికారులు కూడా వచ్చి పరిశీలించారని వివరించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వచ్చి 10 మంది చనిపోయారని చెప్పారని గుర్తు చేశారు. సంబంధిత మంత్రి ఎవరూ చనిపోలేదని ఎలా చెబుతారని ప్రశ్నించారు. డయేరియా మరణాలను తగ్గించడంలో ప్రభుత్వం విఫలమైందని బొత్స విమర్శించారు. బాధిత కుటుంబాలకు వైఎస్ జగన్ రూ. 2 లక్షల సహాయం చేశారని వెల్లడించారు. ప్రభుత్వం ఎందుకు ఇప్పటివరకు పరిహారం ప్రకటించలేదని నిలదీశారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు.

# చిన్నిపై గుస్సా..

అమరావతి,ఆంధ్రప్రదేశ్ రాజధాని కేంద్రం విజయవాడ. విజయవాడ లోక్‌సభ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట.. అయితే టీడీపీకి ఎప్పటికప్పుడు ఎంపీలే తలనొప్పిగా మారుతున్నారన్న వాదన వినిపిస్తుంది. మొన్నటి వరకు పార్టీని ఇబ్బంది పెట్టిన అన్న నానిని వదిలించుకుని.. తమ్ముడు కేశినేని చిన్నిని తీసుకొచ్చి ఎంపీగా గెలిపించుకున్నారు తెలుగు తమ్ముళ్లు.. ఇప్పుడు ఆయనపై కూడా అసంతృప్తి జ్వాలలు వెల్లగక్కుతున్నారు. ఎంపీ వ్యవహారతీరు, ఒంటెద్దు పోకడలతో పార్టీకి తీరని నష్టం కలుగుతుందని వాపోతున్నారు. అసలింత తక్కువ సమయంలో కేశినేని చిన్నిపై అంత వ్యతిరేకత ఎందుకొచ్చింది?రాష్ట్రం మొత్తం వైసీపీ గాలివీచినా 2019లో విజయవాడ లోక్‌సభ స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుంది .. 2014, 19 ఎన్నికల్లో కేశినేని నాని టీడీపీ ఎంపీగా గెలిచారు . రెండో సారి గెలిచినప్పుడు తన షార్ట్ టెంపర్‌తో పార్టీలో అందరికీ దూరమయ్యారు. తన తమ్ముడు కేశినేని చిన్నికి పార్టీలో ప్రాధాన్యత లభిస్తుందన్న కోపం.. మరోసారి తనకు టికెట్ దక్కదన్న అక్కసులో పార్టీపై తిరుగుబాటు చేసి .. హడావుడిగా తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లి జగన్ సమక్షంలో వైసీపీలో చేరిపోయారు. విజయవాడ ఎంపీగా వైసీపీకి సరైన అభ్యర్ధి లేకపోవడంతో కేశినేని నానినే వారికి దిక్కయ్యారు..టీడీపీ నుంచి అనుకున్నట్లుగానే నాని తమ్ముడు కేశినేని చిన్ని టికెట్ దక్కించుకుని అన్నపై ఘన విజయం నమోదు చేశారు. దాంతో నాని రాజకీయ సన్యాసం ప్రకటించడంతో బెజవాడ పాలిటిక్స్‌లో ఆయన అధ్యయనం ముగిసింది. విజయవాడ తమ్ముళ్లు పార్టీకి కేశినేని నాని తలనొప్పి వదిలిందని ఆనందపడుతుంటే.. ఇప్పుడు ఎలాంటి రాజకీయ అనుభవం లేని కేశినేని చిన్ని వారికి తలనొప్పిగా తయారయ్యారంట.విజయవాడ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో టీడీపీనే గెలిచింది. ఇప్పుడు ఇదే పెద్ద సమస్యగా మారిందంట.. ఏడుగురు ఎమ్మెల్యేలతో ఎంపీ చిన్నికి ఏదో రకమైన వివాదం కొనసాగుతోందట. తాను ఎంపీనని వందల కోట్లు ఖర్చుపెట్టి మిమ్మల్ని గెలిపించుకొని, తాను గెలిచానని.. కాబట్టి తాను చెప్పిందే చేయాలని చిన్ని హుకుం జరీ చేశారంట. జగ్గయ్యపేట, నందిగామ తిరువూరు, మైలవరం నియోజకవర్గం నేతలతో ఇసుక విషయమై ఎంపీ అవలంభిస్తున్న వైఖరి వివాదాస్పదంగా తయారైంది.కేశినేని పేరుతో ఆ నియోజకవర్గాల్లో పెద్ద పెద్ద లారీలు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నాయంట. ప్రతి లారీపై కేశినేని అని రాసి మరి ఇసుకను పక్క రాష్ట్రానికి తరలిస్తున్నారని.. కనీసం ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వకుండా వారితో కోఆర్డినేషన్ చేసుకోకుండా ఎంపీ చిన్ని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. దీంతో ఎమ్మెల్యేలు ఇటీవల అధినేతకి ఫిర్యాదు కూడా చేశారు.. దానిపై విచారణ జరిపించి మాట్లాడదామని చంద్రబాబు భరోసా ఇచ్చారంటున్నారు.ఎన్నికల ముగిసే వరకు చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరితో కలసి మెలసి తిరిగిన కేశినేని చిన్ని.. గెలిచిన తర్వాత ఒక కోటరిని ఏర్పాటు చేసుకొని దాంతో లోక్‌సభ సెగ్మెంట్‌ని శాసించాలని చూస్తున్నారంట. కార్యకర్తలు, నేతలు ఆయన్ని కలవాలంటే కోటరీ పర్మిషన్ తీసుకోవాలంట.. తిరుపతి వెంకన్న దర్శనం అన్న అవుతుందేమో కానీ విజయవాడ ఎంపీ దర్శనం కావట్లేదని పార్లమెంటు పరిధిలోని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గెలిచే వరకు నేనే మీరు మీరే నేను అన్న చిన్ని.. గెలిచిన తర్వాత మాత్రం ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్కొక ఇన్చార్జిని.. వారందరినీ కోఆర్డినేట్ చేయడం కోసం పార్లమెంట్ ఆఫీసులో మరికొందరితో ఒక టీమ్‌ని ఏర్పాటు చేసి కార్యకర్తలకి అందుబాటులో లేకుండా పోయారంట. విజయవాడ నగరంలో మూడు అసెంబ్లీ స్థానాలు ఉండగా ఒకచోట బిజెపి గెలిచింది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ముగ్గురు ఎమ్మెల్యేలతో ఆశించిన స్థాయిలో ఎంపీ కి సత్సంబంధాలు లేకుండా పోయాయి.. ఏ కార్యక్రమమైనా ఎవరికి వారే చేసుకుంటున్నారు.ఇటీవల జరిగిన మద్యం టెండర్ల విషయంలో ఎమ్మెల్యేలకు, ఎంపీకి మధ్య బేధాభిప్రాయాలు వచ్చినట్లు బెజవాడలో చర్చ నడుస్తుంది.. తనపై చంద్రబాబుకి లేనిపోని ఫిర్యాదులు చేశారని చిన్ని పై సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా తీవ్ర అసంతృప్తితో ఉన్నారంట. ఇటీవల బెజవాడ వరదల సమయంలో చిన్ని చెప్పిందాన్ని బేస్ చేసుకుని అధికారులు, ప్రజల సమక్షంలో ఉమాపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక వెస్ట్ బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరితో కూడా చిన్నికి సత్సంబంధాలు లేవంట .. సూపర్ సీనియర్ అవ్వడంతో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు తో మాత్రం అంతోఇంతో సయోధ్య కొనసాగిస్తున్నాంటున్నారు. 2019లో వైసిపి గాలిలో కూడా టీడీపీని గెలిపించుకున్న బెజవాడ పై పార్టీ పెద్దలు ఫోకస్ చేయాలని లేకపోతే రానున్న రోజుల్లో ఇబ్బందులు తప్పవని కార్యకర్తలు అంటున్నారు. వైసీపీ కార్పొరేటర్ లని చేర్చుకునే విషయంలో నియోజకవర్గ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు జరగకుండా ఎంపీ నేరుగా చేర్చుకున్నారంట. అదే విభేదాలన్నిటీ ప్రధాన కారణమన్న వాదన వినిపిస్తుంది. మరి ఈ జూనియర్ కేశినేని తలనొప్పిని టీడీపీ పెద్దలు ఎలా సరిచేస్తారో చూడాలి.

# సమాజ్‌వాదీ పార్టీఅధ్యక్షుడు అఖిలేష్

లక్నో, బుల్డోజర్ ఇప్పుడు గ్యారేజ్‌లో ఉంటుందని ఉత్తరప్రదేశ్‌కు చెందిన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ అన్నారు. 'బుల్డోజర్ న్యాయం'పై సుప్రీంకోర్టు తీర్పును ఆయన స్వాగతించారు. ఇకపై పేదల ఇళ్లను కూల్చివేయలేరంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంపై మండిపడ్డారు. నవంబర్ 20న ఉప ఎన్నికలు జరుగనున్న కాన్పూర్‌లోని సిసామావు అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ర్యాలీలో అఖిలేష్ యాదవ్ మాట్లాడారు. 'సుప్రీంకోర్టు ఏం చెప్పిందో మీకు తెలిసి ఉండాలి. ఈ ప్రభుత్వానికి ప్రతీకగా మారిన బుల్డోజర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యానించింది.

# గురివింద సామెత చందంగా కెటిఆర్ వ్యవహారం !



హైదరాబాద్,తప్పులెన్నువారు తమ తప్పులెరుగరయా ..అని వేమన ఏనాడో చెప్పాడు. ఇది అచ్చంగా బిఆర్ఎస్ నేతలకు వర్తిస్తుంది. మరీ ముఖ్యంగా కెటిఆర్, హరీష్ రావులకు అచ్చుగుద్దినట్లుగా ఉంటుంది. మొగుణ్ణి కొట్టి మొగుసాలకు ఎక్కిందన్నది సామెత. చేసిన తప్పులన్నీ చేసి..ఇప్పుడు కాంగ్రెస్ మీదపడి ఏడుస్తున్నారు. పదేళ్ల పాపాల గురించి మాట్లాడరు. తమ పాలనలో అవినీతి వ్యవహారాల గురించి సమాధానం చెప్పరు. తమ పాలనలో మల్లన్నసాగర్ రైతులు తిరగబడితే ఎందుకు కేసులు పెట్టారో చెప్పరు. ఖమ్మం జిల్లాలో రైతులపై ఎందుకు కాల్పులు జరిపారో..ఎందుకు బేడీలు వేశారో చెప్పరు. కాళేశ్వరం అవినీతిపైనా మాట్లాడారు. వికారబాద్ జిల్లాలో రైతులను రెచ్చగొట్టిన ఘటనకు సమాధానం చెప్పాలి. నిజానికి ఫార్మా కంపెనీల సృష్ట ప్రదాత కెటిఆర్. దానిని ఎవరూ కాదనలేరు. రైతుల భూములను అడ్డంగా లాక్కుని వ్యాపారం చేయడం ఎవరు చేసినా నిలదీయాల్సిందే. కానీ బిఆర్ఎస్ కాదు. అది ప్రజలకు వదిలేయాలి. అవినీతి నేతలు నీతులు వల్లించడం సరికాదు. ఎందుకంటే బిఆర్ఎస్ గురించి చెప్పుకుంటూ పోతే కోకొల్లలుగా అవినీతి కథలు ఉన్నాయి. కానీ ఎదురుదాడి చేయడం, గగ్గోలు పెట్టడం ద్వారా పదినెలల ప్రభుత్వంలో అవినీతి జరిగిందని అంటున్నారు. నిజంగానే అవినీతి జరిగితే బయటకు లాగుదాం. కానీ పదేళ్ల అవినీతి గురించి చర్చించకుండా..కేవలం పది నెల్లలోనే అవినీతి జరిగిందని చెప్పడం గురివింద సామెతను గుర్తు చేస్తోంది. ముందుగా పదేళ్ల అవినీతిపై ఊరూవాడా చర్చిద్దాం. ఎవరెవరి భూములు పోయాయో, ధరణితో ఎంతమందిని మోసం చేశారో చర్చిద్దాం. అవినీతిపై చర్చలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నేతలు ఎవరున్నా వదిలిపెట్టకుండా ర్చబండ ఏర్పాటు చేస్తే మంచిది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం, ఆ తర్వాత పార్టీలోని కొందరు కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్‌లో చేరడం వంటి పరిణామాలతో సహజంగానే పార్టీలో కొంత నీరసం ఆవహించింది. ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెల్చుకోక పోవడం కూడా గులాబీ పార్టీకి రాజకీయంగా భారీ దెబ్బ పడింది. ఆ తర్వాత కొద్ది పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ మంత్రులు పార్టీ మారడంతో కారు పార్టీలో నిస్తేజం నిండింది. మరోవైపు ఎమ్మెల్సీ కవిత అరెస్టు కావడం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రాజకీయ మౌనం పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష నేతగా చురుకుగా ఉండాల్సిన కెసిఆర్ ఇంటికే పరిమితం కావడం దారుణం కాక మరోటి కాదు. అధికారం లేకుంటే అసెంబ్లీలో అడుగు పెట్టమన్న రీతిలో కెసిఆర్, జగన్ తీరు ఉంది. ఈ క్రమంలో తమపై అవినీతి కేసుల దాడి పెరగడంతో ఆత్మరక్షణ కోసం బిఆర్ఎస్ విన్యాసాలు చేస్తోంది. ఎదురుదాడిని ఎంచుకుంది. ఇవన్నీ ప్రజలు నమ్ముతారని అనుకుంటే అవివేకం తప్ప మరోటి కాదు. ఇవన్నీ ఎక్కడ మెడకు చుట్టుకుంటాయో అన్న భయంతోనే కెటిఆర్ గత కొద్ది రోజులుగా దూకుడుగా వ్యవహరి స్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులు ఇద్దరూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. అంశాలవారీగా కాంగ్రెస్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేల చేరిక విషయంలో న్యాయస్థానంలో సవాల్ విసిరారు. గతంలో ఎమ్మెల్యేలను మరి గొర్రెల్లాగానే కొనుగోలు చేశారా అన్నది చెప్పాలి. నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వరదలు, రైతుల రుణ మాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే అరికలపూడి గాంధీ సవాళ్ల వంటి అంశాలపై గగ్గోలు చేస్తున్నారు. ఇంత ప్రజాస్వామ్యయుతంగా మాట్లాడుతున్నారంటే అది రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిన స్వేచ్ఛ అని చెప్పక తప్పదు. గతంలో జర్నలిస్టులను మాట్లాడనీయలేదు. సోషల్ మీడియా వారిపైనా కేసులు పెట్టారు. వేధింపులు చేశారు. సిఎంను కలవకుండా చేశారు. మంత్రుల దగ్గరకు రాకుండా కట్టడి చేశారు. ఇన్ని మాట్లాడుతున్న కెటిఆర్ తన హయాంలో జరిగిన అవినతి కేసుల గురించి ముందుగా సమాధానం చెప్పాలి. ఫార్మూలా ఈ రేస్ వ్యవహారంలో విదేశీ కంపెనీకి అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ. 55 కోట్లు నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని, ఈ కేసులో ఏసీబీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో కెటిఆర్‌ను ఎసిబి అరెస్టు చేస్తోందని కాంగ్రెస్ మంత్రులు గత కొద్ది రోజులుగా చెబుతున్నారు. అరెస్టుపై గవర్నర్ అనుమతి తీసుకున్నారని త్వరలోనే కేటీఆర్ అరెస్టు అవడం ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రి కేటీఆర్ ఢిల్లీ యాత్ర అందరినీ ఆకర్షించింది. అరెస్టు నుండి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వ సాయం కోసమే ఢిల్లీ వెళ్లారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటన చేశారు. గతంలో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు బెయిల్ ఎలా వచ్చిందో కూడా తమ వద్ద ఆధారాలున్నాయని చెప్పడం గమనార్హం. ఇలా తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కిన సమయంలో కేటీఆర్ ఢిల్లీలో కాలుపెట్టడం మరింత సంచలనానికి దారి తీసింది. బిజెపితో బిఆర్ఎస్‌కు లోపాయకారి ఒప్పందం ఉందని అందరికీ తెలిసిదే. బీజేపీ నేతలతో మంతనాలు జరిపేందుకేనా అన్న ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో తెలంగాణలో తనపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా మంత్రి కేటీఆర్ అమృత్ టెండర్ల వ్యవహారన్ని తెరపైకి తెచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అమృత్ పథకంలో స్కాంకు తెరలేపారని ఆరోపించారు. అమృత్ పథకంలో పనులకు గాను 8888 కోట్ల టెండర్లను పిలిచిన రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్ రెడ్డి కంపెనీ కట్టబెట్టారని కేంద్ర పురపాలక శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయనకు అందజేశారు. పార్లమెంట్ సమావేశాల్లోగా రేవంత్ సర్కార్ పై చర్యలు తీసుకోవాలని ఢిల్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా రెవెన్యూ మంత్రి పొంగులేటికి సంబంధించిన స్కాంలను బయటపెడతానని హెచ్చరించారు. తప్పులేదు. రేవంత్, పొంగులేటిలు తప్పు చేసివుంటే కోర్టుకీడ్వాల్సిందే. అందుకే అందిరి అవినీతిపైనా చర్చ జరగాలి. విచారణ జరగాలి. కేసులు వేయాలి. అందుకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు మాత్రమే పరిష్కారం చేయగలవు.

# మహిళను 20ముక్కలు చేసిన కిరాతకుడు

భద్రాద్రి ,డబ్బు వ్యవహారంలో వివాదం చోటుచేసుకోవడంతో ఓ కిరాతకుడు మహిళను 20 ముక్కలు చేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెంలో చోటుచేసుకుంది. సింగరేణిలో ఉద్యోగం అంటే ఆ దంపతులు నమ్మారు. ఉద్యోగం వస్తే హ్యాపీగా బతికేయొచ్చు అనుకున్నారు. వడ్డీకి లక్షల్లో డబ్బు తీసుకుని మరో మహిళలకు, ఓ వ్యక్తికి ఇచ్చారు. అంతే అటు ఉద్యోగం రాక, ఇటు డబ్బులు లేక తీవ్ర ఆవేదనకు గురయ్యారు. చివరకు ఆత్మహత్య చేసుకున్నారు. అయితే ఉద్యోగం ఇప్పిస్తానని మాట ఇచ్చిన మరో వ్యక్తి, మహిళకు మధ్య డబ్బుల వ్యవహారంలో విభేదాలు మొదలయ్యాయి. దీంతో విసుగు చెందిన వ్యక్తి మహిళను కిరాతకంగా హతమార్చాడు. చివరకు ఆమెను 20 ముక్కలు చేసి ఓ మూటలో కట్టి పంట పొలాల్లో పడేశాడు.మహిళ మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుకున్న పోలీసులే షాకింగ్ గురి చేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెంలో సంచలనంగా మారింది. జూలూరుపాడు మండలానికి చెందిన పార్వతి, రత్న కుమార్ అనే దంపతుల వద్ద ఖమ్మం జిల్లా కొమ్ముగూడెంకు చెందిన వీరభద్రం, స్వాతి ఇద్దరు కలిసి 16 లక్షలు తీసుకున్నారు. సింగరేణిలో ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అయితే ఉద్యోగం రాకపోవడంతో నెల నెలా వడ్డీ పెరుగుతూ వచ్చింది. దీంతో రత్నకుమార్, పార్వతి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో స్వాతి, మృతి చెందిన రత్నకుమార్ కుటుంబానికి డబ్బులు ఇస్తామని హామీ ఇచ్చింది.ఈనేపథ్యంలో స్వాతి, ప్రియుడు వీరభద్రం మధ్య విభేదాలు మొదలయ్యాయి. రూ. 16 లక్షలు వ్యవహారం స్వాతి ఎక్కడ పోలీసులకు తన గురించి ఫిర్యాదు చేస్తుందోనని వీరభద్రం భయపడ్డాడు. మాయమాటలు చెప్పి స్వాతిని కిడ్నాప్ చేశాడు. అనంతరం ఆమెను దారుణంగా హతమార్చాడు.



స్వాతిని ఎవరూ గుర్తుపట్టలేనంతగా 20ముక్కలు చేశాడు వీరభద్రం. ముక్కలుగా చేసిన స్వాతిని ఒక మూటలో వేసి.. పక్కనే వున్న పొలంలో పడేసి ఏమీ తెలియనట్లు వీరభద్రం అక్కడి నుంచి వెళ్లిపోయాడు.అయితే స్వాతి మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న భద్రాది పోలీసులు దర్యాప్తు కొనసాగుతున్న సమయం లో ఓ రైతు నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దీంతో పంట పొలాల వద్దకు వెళ్లిన పోలీసులు షాకింగ్ కు గురయ్యారు. ఒక మూటలో ముక్కలుగా వున్న మహిళ మృతదేహాన్ని చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే ఆ మూటను ఆసుపత్రికి తరలించి పరిశీలించగా.. అందులో వున్న ముక్కలైన మృతదేహం స్వాతిదేనని గుర్తించారు. గత కొద్దిరోజులుగా స్వాతి అనే మహిళ మిస్సింగ్ కేసు దర్యాప్తు చేసున్న విషయం తెలుసుకున్న పోలీసులు.. ఆమెను ఇలా ముక్కలు చేసింది వీరభద్రం అని గుర్తించారు. వీరభద్రంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మరోమారు మోడీ విదేశీ పర్యటన



న్యూఢిల్లీ,భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు ఖండాల్లో మూడు దేశాలు పర్యటించనున్నారు. నవంబర్ 16 నుంచి 21 వరకు ఆయన ఆఫ్రికా ఖండంలోని నైజీరియాతో పాటు దక్షిణ అమెరికా ఖండంలోని బ్రెజిల్, గయానా దేశాలను సందర్శించనున్నారు. గ్లోబల్ సౌత్ నినాదంతో ప్రపంచం లోని దక్షిణ దిక్కున ఉన్న దేశాల గళాన్ని బలంగా వినిపిస్తున్న ప్రధాని మోదీకి ఈ మూడు దేశాల పర్యటన వ్యూహాత్మక ప్రాధాన్యతగా మారింది. ఆయా దేశాలతోనే కాదు, ఆ ఖండాలతోనే సంబంధాలను మరింత మెరుగుపరుచుకోవడంలో ఈ పర్యటన కీలకంగా మారనుంది. ప్రధాని నరేంద్ర మోదీ రెండు ఖండాల పర్యటన వివిధ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచ వేదికపై భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఆఫ్రికా, దక్షిణ అమెరికా ఖండాలతో పాటు కరేబియన్ దీవుల్లో దేశాలతో భారత బంధం మరింత దృఢోపేతం కానుంది.ప్రధాని మోదీ నైజీరియా పర్యటన విశేషాలను గమనిస్తే.. 17 ఏళ్ల తర్వాత భారత ప్రధాని తొలిసారిగా నైజీరియాలో పర్యటిస్తున్నారు. ఆ దేశ అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధాని మోడీ, నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు మధ్య వివిధ అంశాలపై చర్చలు జరుగుతాయి. ఇవి రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించడం, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో దోహదపడతాయి. భారత్, నైజీరియా దేశాలు 2007 నుంచి వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇందులో భాగంగా ఆర్థిక, ఇంధన, రక్షణ రంగాల్లో సహకారం అందించే ఒప్పందాలు కూడా ఉన్నాయి. దాదాపు 200 భారతీయ కంపెనీలు నైజీరియాలో ఇప్పటికే 27 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టాయి. ప్రధాని మోదీ ఇక్కడ భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. మోదీ పర్యటన రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. నవంబర్ 18, 19 తేదీల్లో బ్రెజిల్‌లోని రియోడిజనీరో నగరంలో జరగనున్న జి20 సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. గతేడాది జీ-20 సదస్సును భారత్ విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఆ సదస్సుకు బ్రెజిల్ వేదికైంది. ప్రస్తుతం బ్రెజిల్, దక్షిణాఫ్రికాతో పాటు భారతదేశం కూడా ఉ20 ట్రోకాలో భాగంగా ఉంది. ఈ సమ్మిట్‌లో ప్రధాని మోదీ ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన వివిధ అంశాలపై భారతదేశ వైఖరిని వ్యక్తపరుస్తారు. భారతదేశంలో ఉ20 న్యూఢిల్లీ లీడర్స్ స్టేట్‌మెంట్ ఫలితాలను కూడా సమీక్షిస్తారు. అంతే కాకుండా జి-20లో పాల్గొనేందుకు వచ్చిన పలువురు ప్రపంచ నేతలతో కూడా ప్రధాని

# బీజేపీకి అధ్యక్షుడయ్యేదెవరు?

హైదరాబాద్,అసెంబ్లీ ఎన్నికలు అయిపోయాయి. పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి. మంత్రి పదవుల పంపకాలు కూడా జరిగిపోయాయి. ఇక పార్టీ పదవుల్లో పంపకాలే మిగిలి ఉన్నాయి. దాంతో బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ మొదలైంది. కొత్త అధ్యక్షుడిని నియమించే కసరత్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర కాషాయ దళపతి అయ్యేందుకు నలుగురు నేతలు తీవ్రంగా పోటీ పడుతున్నారట. తనకు అధ్యక్ష బాధ్యతలు ఇస్తే పార్టీని పవర్ లోకి తెస్తానంటూ విజ్ఞప్తులు చేస్తున్నారట. ఆ నలుగురిలో తెలంగాణ బీజేపీకి అధ్యక్షుడయ్యేదెవరు? ఆ నేత రెండోసారి పార్టీ స్టేట్ బాస్ కాబోతున్నారా? ప్రశ్నించే గొంతులకా.. పార్టీలో ఉన్న సీనియర్ కా.. అధ్యక్ష పీఠం దక్కేది ఎవరికి.?

రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఆ నలుగురు నేతల లాబీయింగ్..

సంస్థాగత ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. బూత్ స్థాయి నుంచి మొదలుకుని రాష్ట్ర, జాతీయ అధ్యక్షుడి వరకు ఎన్నికల ప్రక్రియ ద్వారా నియామకం జరగనుంది. డిసెంబర్ నెలాఖరున రాష్ట్ర అధ్యక్ష పదవికి, జనవరిలో జాతీయ అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగే అవకాశముంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితోపాటు జాతీయ అధ్యక్షుడు ఎవరవుతారనే ఉత్కంఠ కాషాయ శ్రేణుల్లో కనిపిస్తోంది. అయితే రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఇప్పటికే నలుగురు నేతలు లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ ఎవరు అవుతారనే దానిపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాకే పార్టీలో జోష్..

ఇప్పటికే బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ గా పనిచేసి.. ఇప్పుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కొనసాగుతోన్న బండి సంజయ్ కు మరోసారి పార్టీ అధ్యక్ష పగ్గాలు దక్కుతాయనే టాక్ వినిపిస్తోంది. బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాక పార్టీలో జోష్ వచ్చిందంటున్నారు ఆ పార్టీ నేతలు. ఆయన ఆధ్వర్యంలోనే దుబ్బాక, హుజురాబాద్ బైపోల్ లో విజయంతో పాటు గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటామంటున్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మీద గట్టిగా పోరాడిన నేతగా సంజయ్ కు క్యాడర్లో గుర్తింపు ఉంది. ఇప్పుడు మళ్లీ గ్రేటర్ ఎన్నికలు వస్తుండటంతో పాటు పార్టీ అధికారంలోకి వచ్చేంత పటిష్టం కావాలంటే సంజయ్ ను అధ్యక్షుడిని చేస్తేనే బాగుంటుందన్న అభిప్రాయాలున్నాయి.అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందు సడెన్ గా ఆయనను అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించడంతో బీజేపీ క్యాడర్ నిరుత్సాహానికి గురైంది. కట్టర్ బీజేపీ నేతగా.. మాస్ లీడర్ గా సంజయ్ కు యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. అందుకే అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయనను తప్పించడం వల్ల జరిగిన డ్యామేజ్ ను కంట్రోల్ చేసుకోవాలంటే తిరిగి మళ్లీ సంజయ్ నే ప్రెసిడెంట్ చేయాలన్న వాదన వినిపిస్తోంది.

ఈటలకు పగ్గాలు ఇస్తే బీసీకి అవకాశం ఇచ్చినట్లు ఉంటుందని పార్టీ భావన..

ఇక మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేరు బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. బండి సంజయ్ ని అధ్యక్షుడిగా తప్పించి.. కిషన్ రెడ్డికి బాధ్యతలు ఇచ్చే సమయంలోనే ఈటల ప్రెసిడెంట్ అవుతారని చర్చ జరిగింది. కానీ ఆయనకు బాధ్యతలు ఇవ్వలేదు. అయితే ఈటల రాజేందర్ ని పార్టీ ప్రెసిడెంట్ చేస్తే బీసీకి అవకాశం ఇచ్చినట్లు ఉంటుందని పార్టీ భావిస్తున్నట్లు టాక్.

ప్రశ్నించే గొంతుగా రఘునందన్ కు ప్రజల్లో గుర్తింపు..

ఇక మరో నేత.. మెదక్ ఎంపీ రఘునందన్ రావు బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ రేసులో ఉన్నారు. ఆయన బీజేపీలో పుట్టి పెరిగిన నేత కాకపోయినా..ఆ పార్టీలో చేరగానే.. సిద్ధాంతాలను అడాప్ట్ చేసుకుని..ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చిన నేతలా పార్టీ కోసం గళం వినిపిస్తుంటారు. అంతేకాదు ప్రశ్నించే గొంతుగా రఘునందన్ కు ప్రజల్లో గుర్తింపు ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా దుబ్బాకలో ఓడినా పట్టుబట్టి మెదక్ ఎంపీ టికెట్ తెచ్చుకుని గెలిచి సత్తా చాటారు రఘునందన్. ఇప్పుడు అధ్యక్షుడిగా అవకాశం ఇస్తే.. పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని ఆయన చెప్తున్నట్లు తెలుస్తోంది.

రేసులో రామచంద్రరావు, డీకే అరుణ, అరవింద్..

బీజేపీ సీనియర్ లీడర్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్రావు కూడా పార్టీ అధ్యక్ష రేసులో ఉన్నారు. ఆయన పార్టీలో మొదటినుండి ఉన్న సీనియర్ నేత. గ్రేటర్ బీజేపీ ప్రెసిడెంట్ గానూ పనిచేసిన అనుభవం ఉంది. ఒకవేళ ఆయనకు పార్టీ ప్రెసిడెంట్ పగ్గాలు అప్పగిస్తే..ఎలా ఉంటుందని కూడా అధిష్టానం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కూడా కాషాయ దళపతి రేసులో ఉన్నట్లు టాక్ నడుస్తోంది.ఆశావహులు ఎక్కువగా ఉండటంతో..సామాజిక సమీకరణాలు..రాజకీయ పరిస్థితులపై లెక్కలు వేసుకుంటుందట పార్టీ హైకమాండ్. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ నేతకు అవకాశం ఇస్తే బాగుంటుందనే దానిపై కసరత్తు చేస్తుందట. అధిష్టానం ఆలోచన ఎలా ఉన్నా నేతల లాబీయింగ్ మాత్రం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారానికి బీజేపీ హైకమాండ్ ఎలాంటి ముగింపు ఇస్తుందో చూడాలి.

# ఉసిరి శివస్వరూపం...

తిరుమల,కార్తీక మాసానికి, ఉసిరి మధ్య ఉన్న సంబంధం అంతాఇంతా కాదు. కార్తిక మాసంలో ఉసిరికి ఎంతో ప్రాధాన్యత ఉంటుందని తెలిసిందే. కార్తిక మాసం వచ్చిందంటే చాలు చాలా మంది శైవ క్షేత్రాల్లో ఉసిరితో దీపాలను వెలిగిస్తుంటారు. ఇక కార్తిక పౌర్ణమి రోజు స్నానం చేసే నీటిలో ఉసిరి వేసుకొని స్నానం చేస్తారననే విషయం తెలిసిందే. పురాణాల ప్రకారం ఉసిరి చెట్టును ఈశ్వర స్వరూపంగా భావిస్తారు. అందుకే ఈ మాసంలో ఉసిరి చెట్టును పూజిస్తారు. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపాలను వెలిగిస్తుంటారు. ఇలా చేయడం వల్ల కష్టాలన్నీ దూరమై మంచి జరుగుతుందని విశ్వసిస్తుంటారు. వ్యాస మహర్షి రచించిన శివమహాపురాణంలో ఈ విషయాలను వెల్లడించారు. ఇక ఉసిరికాయ అంటే లక్ష్మీదేవికి కూడా ప్రతిరూపమని భావిస్తుంటారు. అందుకే కార్తిక మాసంలో ఉసిరి దీపం వెలిగిస్తే లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని విశ్వసిస్తారు.ఇక కార్తిక పౌర్ణమి రోజున ఉసిరి దీపాలను వెలిగించడం ఎంతో మంచిదని చెబుతుంటారు. ఈ రోజు ఉసిరి దీపాన్ని వెలిగించడం వల్ల శ్రీ మహావిష్ణువు అనుగ్రహం కూడా లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. అలాగే కార్తిక పౌర్ణమి రోజున ఉసిరి దీపాన్ని వెలిగిస్తే నవగ్రహ దోషాలు తొలగి పోతాయని చెబుతుంటారు. కార్తిక మాసంలో ఉసిరి దీపాన్ని వెలిగించే సమయం లో కొన్ని నియమాలు పాటించాలని పండితులు చెబుతున్నారు. శివాలయం లేదా విష్ణు ఆలయ ప్రాంగణంలో నీటితో శుభ్రం చేసి వరిపిండితో ముగ్గు పెట్టాలి. ముగ్గును పసుపు కుంకుమలతో, పూలతో అలంకరించాలి. తరువాత ఉసిరికాయను తీసుకుని, పై భాగంలో గుండ్రంగా తొలిచి, ఆ తర్వాత అందులో నెయ్యిని నింపాలి. ఆ తర్వాత తామర కాడలతో తయారైన వత్తులను వేసి దీపా న్ని వెలిగించాలి. దీపాన్ని పసుపు కుంకుమలతో, అక్షింతలతో అలంకరించాలి.

# కోల్‌కతాలో భారీ అగ్ని ప్రమాదం

కోల్‌కతా,పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని సంధ్యా బజార్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి కథ.. అడ్డం తిరిగిందా..?



కామారెడ్డి:ఆ జిల్లాలో ఒక బీజేపీ ఎమ్మెల్యే సడన్‌గా దూకుడు తగ్గించేశారు. తాను సైలెంట్ అవ్వడమే కాదు నియోజకవర్గంలోని పార్టీ క్యాడర్, లీడర్లను కూడా సైలెన్స్ ప్లీజ్ అంటున్నారట. వివాదాల్లో తలదూర్చొద్దని, పంచాయతీలు తన వద్దకు తేవొద్దని, అసలు సెగ్మెంట్లో ఎలాంటి హడావుడి చేయవద్దని చెప్పేశారంట. సదరు ఎమ్మెల్యే గెలిచింది ఆషామాషీ అభ్యర్థులపై కాదు. ఆ విజయం కోసం ఆయన ఎవరూ ఇవ్వని హామీలు గుప్పించారు. ఇప్పుడు వాటి ఊసే మర్చిపోయినట్లు ప్రవర్తిస్తుండటం ఆయన అనుచరులకు కూడా మింగుడుపడటం లేదంట. ఇంతకీ ఎవరా ఎమ్మెల్యే? ఏంటా కథ?తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి.. ఇద్దరు ఉద్దండులను ఓడించి. రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డిలపై కాటిపల్లి అనూహ్య విజయం సాధించారు. గెలిచిన కొద్ది రోజుల పాటు దూకుడుగా ఉన్న సదరు ఎమ్మెల్యే.. కొద్ది రోజులుగా ష్.. గప్ చిప్ అంటూ మౌనం పాటిస్తున్నారు. వివాదాలకు దూరంగా ఉంటున్నారు. ముఖ్య నేతలు, కార్యకర్తలకు సైతం వివాదాల్లో తలదూర్చొద్దని చెబుతున్నారట. కొద్ది రోజుల వరకు ఏ పంచాయతీలు తన వద్దకు తీసుకు రావొద్దని చెప్పేశారట.ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీచేసిన కాటిపల్లి వెంకటరమనారెడ్డి ప్రచారంలో ఘనమైన హామీలు గుప్పించారు . 150 కోట్ల రూపాయల సొంత నిధులతో నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని సొంత మ్యానిఫెస్టో కూడా ప్రకటించారు. అయితే గెలిచి ఏడాది కావస్తున్నా ఆ హామీల ఊసే ఎత్తడం లేదంట. హామీల విషయమై ఓ వైపు ప్రజలు, ప్రతిపక్షాలు విమర్శలు సంధిస్తున్నా.. ఆయన మాత్రం వ్యూహాత్మకంగా మౌనం పాటిస్తున్నారు. ఎమ్మెల్యే సైలెంట్ అవ్వడంతో ఆయన అనుచరులు కూడా ఎన్నికల హామీలపై ఏం మాట్లాడలేక పోతున్నారంట. ప్రజలకు సమాధానం చెప్పలేక ముఖం చాటేస్తున్నారంట.కాటిపల్లి వెంకటరమణారెడ్డి మౌనం వెనుక వ్యూహం ఉందటున్నారు ఆయన అనుచరులు.. గ్రామాల వివాదాల్లో వేలు పెడితే.. త్వరలో జరిగే స్దానిక సంస్థల ఎన్నికల్లో మైనస్ అవుతుందని, అందుకే ఎవరూ వివాదాల జోలికి వెళ్లవద్దని చెప్తున్నారంట. త్వరలో జరగనున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మెజార్టీ సీట్ల పై ఆయన కన్నేశారంటున్నారు. దిగ్గజాలను ఓడించి అసెంబ్లీలో అడుగు పెట్టిన ఎమ్మెల్యే రమణారెడ్డి.. నియోజకవర్గంలో మరింత పట్టు పెంచుకోవడానికి మౌనంగా పావులు కదుపతున్నారంటున్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ.. స్థానిక సంస్థల టికెట్ల ఆశావాహుల్ని గ్రౌండ వర్క్ చేసుకోవాలని సూచించారట.ఎవరు ఏం అనుకున్నా.. తన పని తాను చేసుకుపోయే కాటిపల్లి.. త్వరలో జరిగే లోకల్ బాడీ ఎన్నికల కోసం ఇప్పటి నుంచే స్కెచ్ లు వేస్తున్నారంట. మెజార్టీ సీట్లు గెలిస్తే పార్టీలో మరింత పట్టు పెరుగుతుందని భావిస్తున్నారట. అయితే ప్రస్తుతమున్న పోటీ రాజకీయ వాతావరణంలో దూసుకుపోవాలని, ప్రత్యర్థుల తప్పులను ఎత్తిచూపితూ దూకుడు ప్రదర్శిస్తే కాని ప్రజల దృష్టి ఆకర్షించలేమని.. అలాంటిది మౌనమునిలా వ్యవహరిస్తే గెలిచేది ఎలా అని పార్టీ కేడర్ అయోమయంలో పడిందంట.కాషాయ పార్టీ ఎమ్మెల్యే మౌనం అర్థం కాని ప్రజలు.. ఎందుకు గెలిపించామా? అని తలలు పట్టుకుంటున్నారట. మాజీ సీఎం కేసీఆర్ నో.. తాజా సీఎం రేవంత్ రెడ్డి నో గెలిపించుకుంటే కథ వేరేలా ఉండేదని.. ఇద్దరిలో ఎవరు గెలిచినా ప్రతిపక్ష నేత నియోజకవర్గంగానో, లేదా ముఖ్యమంత్రి నియోజవర్గంగానో ఉండేదని గొణుక్కుంటున్నారు కాటిపల్లిని గెలిపించిన కామారెడ్డి ఓటర్లు.. అయితే ఇక్కడ మరో వాదన కూడా గెలిపిస్తుంది. గట్టిగా మాట్లాడితే ప్రత్యర్థులు, ప్రజలు తాను సొంతగా ప్రకటించిన 150 కోట్ల రూపాయల మ్యానిఫెస్టో గురించి ప్రశ్నిస్తారన్న భయంతోనే ఆయన సైలెంట్ అయ్యారన్న విమర్శలు కూడా గట్టిగానే వినిపిస్తున్నాయి. మరి చూడాలి రానున్న నాలుగేళ్లలో ఎమ్మెల్యే వ్యవహారతీరు ఎలా ఉంటుందో?

# షాకింగ్.. త్వరలో పెరగనున్న కూరగాయల ధరలు...



దేశంలో ఈసారి వచ్చిన పెళ్లిళ్ల సీజన్‌లో కూరగాయల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో పెళ్లిళ్లు చేసుకునే వారు వంటల కోసం ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుందని అంటున్నారు. ఇప్పటికే కిరాణా సామాగ్రి, ఆయిల్ ధరలు కూడా చాలా పెరిగాయి. ఎందుకంటే ఇటీవల వచ్చిన నివేదికలో రిటైల్ ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది. భారతదేశ రిటైల్ ద్రవ్యోల్బణం (%ఱఅటశ్రీ్ఫఱశీఅ%) ఆగస్టులో 5.49 శాతం నుంచి అక్టోబర్‌లో 14 నెలల గరిష్ట స్థాయి 6.21 శాతానికి పెరిగింది. పెరుగుతున్న కూరగాయల ధరల నేపథ్యంలో ఆహార ద్రవ్యోల్బణం గత నెలలో 9.2 శాతం నుంచి 10.87 శాతానికి చేరుకుంది.

కారణమిదేనా..

అయితే దీనికి ప్రధాన కారణం కూరగాయల ధరలు 42.18 శాతం పెరగడమేనని నిపుణులు అంటున్నారు. పచ్చికూరగాయల ధరలు గతం కంటే స్వల్పంగా తగ్గాయి. కానీ వెల్లుల్లి, బంగాళదుంప వంటి తదితర ధరలు మాత్రం నిలకడగా ఉన్నాయి. ఇవి మరికొన్ని రోజుల్లో మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఇదే సమయంలో డ్రైఫ్రూట్స్ ధరలు కూడా పెరగడం విశేషం. ఇక బంగారం ధరల విషయానికి వస్తే పెళ్లిళ్ల సీజన్ ఉన్న నేపథ్యంలో అనేక మంది ముందే బుక్ చేసుకున్నారు. ఈ క్రమంలో వీటి ధరలు గతంలో కంటే తగ్గే ఛాన్స్ ఉందని చెబుతున్నారు.

బంగారం, వెండి ఇలా..

దీపావళి నాటికి కిలో వెండి ధర రూ. 99 వేలకు చేరుకోగా, 10 గ్రాముల బంగారం ధర రూ. 82-83 వేలకు చేరుకుంది. ప్రస్తుతం వెండి ధర కిలో రూ. 90-91 వేలకు తగ్గగా, బంగారం ధర కూడా 10 గ్రాములు రూ.78 వేల స్థాయికి చేరుకుంది. అందువల్ల తగ్గిన రేట్ల ప్రయోజనం ముందుగా కొనుగోలు చేసిన వారికి లభించలేదని చెప్పవచ్చు. అయితే మరికొన్ని రోజుల్లో బంగారం ధరలు మాత్రం పెరిగే అవకాశం లేదని పలువురు చెబుతుండగా, మరికొంత మంది మాత్రం పెరుగుతాయని అంటున్నారు.

గతంలో ఇలా..

ఏది ఏమైనా నిత్యావసరాల ధరలు ఇంకొన్ని రోజుల్లో పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ఎక్కువ రోజులు నిల్వ ఉండే ఉత్పత్తులు ముందుగానే కొనుగోలు చేసుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. గతంలో దసరా పండుగకు ముందే వంట నూనెల ధరలు పెరుగుతాయని తెలిసి అనేక మంది ముందే పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేశారు. ఇలా చేయడం వల్ల కొంత మందికి ప్రయోజనం చేకూరగా, మరికొంత మందికి మాత్రం నష్టం జరిగింది. వంటనూనెను అనేక మంది ముందే కొనుగోలు చేయడంతో పండుగ సమయాల్లో పలువురు ఎక్కువ రేటుతో తీసుకోవాల్సి వచ్చింది.

# అవినీతి వ్యవహారాల్లో కేంద్రం స్పందించేనా





న్యూఢిల్లీ,అవినీతి వ్యవహారాల్లో కేంద్రం ఎప్పుడూ నిజాయితీగా వ్యవహరించడం లేదు. అవినీతి వచ్చిన సందర్భాల్లో విచారణలు జరగడం లేదు. అవినీతి నేతలను నిలదీయడం లేదు. కేసులు కూడా తెమలడం లేదు. కేవలం ఇడి, సిబిఐలు దాడులు చేయడం, జైళ్లకు పంపడం, విచారణలు సాగడం, బెయిళ్లు రావడం షరామామూలుగా మారింది. ఈ క్రమంలో దేశంలో రాజకీయ నేతలకు కేసుల భయం లేకుండా పోయింది. బిఆర్ఎస్ నేతల అవినీతి, జగన్ అవినీతిపైనా చర్యలు లేవు. ఇప్పుడు రేవంత్‌పైనా కెటిఆర్ ఆరోపణలు చేస్తున్నారు. అవినీతికి పాల్పడుతున్నారని, కాంగ్రెస్ కోసం ఎన్నికల ఖర్చును పంపుతున్నారని, రాహుల్‌కు కప్పం కడుతున్నారని ప్రధానంగా బిజెపి కూడా ఆరోపిస్తోంది. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఢిల్లీ వేదికగా ఆరోపణలు చేయడం వెనక కాంగ్రెస్‌ను దెబ్బకొట్టడం ద్వారా బిజెపికి మేలు చేస్తున్నారా అన్న చర్చ సాగుతోంది. ఇటీవలే మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ చేపట్టిన పథకాలపైన మాట్లాడి అక్కడి ఓటర్లను ప్రభావింత చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్ ఢిల్లీ వెళ్లి మరీ కాంగ్రెస్ సర్కార్ ను, రేవంత్ తీరును గట్టిగా విమర్శిస్తూ మాట్లాడటం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే అమృత్ పథకంలో అవినీతికి తెరలేపారని చెప్పే ప్రయత్నం చేయడం, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు, ఏకంగా రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మా కంపెనీకి తన స్వంత అల్లుడి కోసం భూములు కట్టబెడుతున్నారని అందులో భాగంగా అక్కడి ప్రజలు తిరగబడ్డారని ఢిల్లీ పర్యటనలో చెప్పే ప్రయత్నం చేశారు. అటు బీజేపీకి- ఇటు బీఆర్ఎస్ కు ఉమ్మడి శత్రువు కాంగ్రెస్. ఈ నేపథ్యంలో కేటీఆర్ కామెంట్స్ ఎంతో కొంత బీజేపీకి లాభం చేకూర్చే అంశం అనే చెప్పాలి. ఇదంతా బిజెపితో కలిసి ప్లాన్ చేశారని రాజకీయంగా చర్చ సాగుతోంది. ఇది ఆ రెండు పార్టీల వ్యూహంలో భాగమా.. లేక తనపై ఆరోపణలు చేసినందుకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారా అన్నది మాత్రం ఇప్పటికిప్పుడు చెప్పలేకపోయినా రానున్న రోజుల్లో బీజేపీ- బీఆర్ఎస్ దోస్తానా బయటపడనుంది. ప్రస్తుతం కేటీఆర్ ఢిల్లీ యాత్ర మాత్రం రాజకీయ వర్గాల్లో తీవ్రమైన చర్చకు దారి తీసిందనడంలో మాత్రం ఎలాంటి సందేహం లేదు.తెలంగాణలో జరిగిన అమృత టెండర్ల స్కాంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌కి తెలంగాణ ఏటీఎంలా మారిందని ఆరోపించిన ఆయన... తెలంగాణలో జరుగుతున్న అవినీతిపైన స్పందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతి గురించి మహారాష్ట్ర ఎన్నికల్లో మాట్లాడడం కాదని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్ఆర్ టాక్స్ ఆరోపణలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆధారాలతో సహా తెలంగాణ అమృత్ టెండర్లలో అవినీతిపైన ఫిర్యాదు చేశామని ప్రధానమంత్రి స్పందిస్తారో లేదో చూడాల్సి ఉంది. నరేంద్ర మోడీ, బిజెపి నేతలు చేస్తున్న ఆరోపణలు నిజమే అయితే అమృత్ టెండర్లలలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇది బిజెపి చిత్తశుద్ధికి ఒక పరీక్ష అని గుర్తించాలి. అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి, మంత్రుల కుటుంబ సభ్యులకు టెండర్లు ఇచ్చారని కేటీఆర్ ఆరోపణ. రూ. 8888 కోట్లపైగా టెండర్లు ప్రభుత్వం పిలిచిందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ అవినీతిపై చర్యలకు దిగితే గతంలో కాళేశ్వరం ఎటిఎం అన్న ప్రధాని మోడీ బిఆర్ఎస్‌పైనా చర్యలు తసీఉకోవాల్సి ఉంటుంది. ఇది బిజెపి చేస్తేనే చిత్తశుద్దిగా కేంద్రం వ్యవహరించినట్లుగా చూడాలి. లేకుంటే లోపాయకారి వ్యవహారం ఉన్నట్లే. తెలంగాణలో జరుగుతున్న అనేక అవినీతి కార్యక్రమాలపై ఎండగడ తామన్న బిజెపికి ఇదో మంచి అవకాశం. ఎలాంటి అర్హతలు లేకున్నా టెండర్లు కట్టబెట్టారంటున్నారు కేటీఆర్. ఇందుకోసం అన్ని అర్హతలు ఉన్న ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీ ఉపయోగించారన్నారు. కానీ టెండర్లు గెలుచుకున్న కంపెనీ కేవలం 20 శాతం పనులనే చేస్తుందన్నారు. మిగిలింది అంతా కేవలం రెండు కోట్ల రూపాయల వార్షిక లాభం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది కంపెనీకీ ఇచ్చారని అంటున్నారు. ఈ మేరకు ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజికి సమాచారం ఇచ్చారన్నారు. అమృత్ టెండర్లపైన కేంద్రమంత్రి మనోహర్‌లాల్ కట్టర్ ఫిర్యాదు చేసినప్పుడు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు కేటీఆర్. తనపై ఎలాంటి కేసు పెట్టుకున్నా, విచారణలు చేసుకున్నా భయం లేదంటున్న కేటీఆర్ తనపై వచ్చిన ఆరోపణలపైనా విచారణ కోరాలి. తాను సుద్దపూసనని చెప్పడం సరికాదు.

# అసభ్య పోస్టులు పెట్టిన వారిపై కేసులు పెడితే తప్పేముంది?



అమరావతి, సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెడుతున్నవారిపై పోలీసులు కేసులు పెడుతున్నారంటూ పిల్ వేయడంపై హైకోర్ట్ అభ్యంతరం తెలిపింది. సోషల్ మీడియా ఆక్టివిస్టలపై పోలీసులు మూకుమ్మడిగా కేసులు నమోదు చేయడంపై జర్నలిస్టు విజయబాబు వేసిన పిల్‌పై హైకోర్ట్‌లో బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఈ కేసులకు సంబంధించి పిల్ వేయడంపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అసభ్యకర పోస్టులు పెట్టినవారిపై పోలీసులు కేసులు పెడితే తప్పేముందని న్యాయస్థానం ప్రశ్నించింది. ఒక దశలో న్యాయమూర్తులను కూడా అవమానపర్చేలా పోస్టులు పెట్టారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పోలీసుల చర్యలను నిలువరిస్తూ ఎలాంటి బ్లాంకెట్ ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టీకరించింది. పోలీసులు పెట్టిన కేసులపై అభ్యంతరం ఉంటే సంబంధిత వ్యక్తులు నేరుగా కోర్టును ఆశ్రయించవచ్చని వెల్లడించింది. అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై పోలీసులు చట్టనిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తుంటే తాము ఎలా నిలువరించగలమని వ్యాఖ్యలు చేసింది. పిల్‌కు సంబంధించి తగిన ఉత్తర్వులు ఇస్తామని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. ఇటీవల కాలంలో కొన్ని సోషల్ మీడియాల్లో కొంతమంది మహిళలను కూడా దూషిస్తూ పెట్టిన పోస్టులను హైకోర్టు ధర్మాసనం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. దీనికి ముందే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం మాత్రం జడ్జిలపై కూడా పోస్టులు పెట్టారని, ఇలా అసభ్యకరంగా పోస్టులు పెడితే తామెలా నిలువరించగలమని నిలదీసింది. అదేవిధంగా అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారిని పోలీసులు చట్టం ప్రకారం తప్పనిసరిగా వారిపై కేసులు నమోదు చేస్తారని స్పష్టం చేసింది. ఈ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ హైకోర్టు బ్లాంకెట్ ఉత్తర్వులు ఇవ్వమని పునరుద్ఘాటించింది. ఈ విధంగా సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టడం క్షమార్హం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. కాగా.. సోషల్ మీడియా ఆక్టివిస్ట్‌లపై పోలీసులు మూకుమ్మడిగా కేసులు నమోదు చేయడంపై జర్నలిస్టు విజయబాబు హైకోర్టులో పిల్ వేసిన విషయం తెలిసిందే. అయితే జగన్ జమానాలో విజయబాబు కీలక పదవులు నిర్వహించారు. అంతేకాదు గతంలో ఒక పత్రికకు ఎడిటర్‌గా కూడా విజయబాబు వ్యవహరించారు.

# జమ్ముకశ్మీర్ పెరుగుతున్న ఉగ్ర కార్యకలాపాలు



జమ్ముకశ్మీర్, జమ్మూ కశ్మీర్‌లో విదేశీ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఉగ్రవాదుల కార్యకలాపాలతో పాటు రిక్రూట్‌మెంట్‌లు నిర్వహించే పద్ధతుల్లో సైతం మార్పులు కనిపిస్తున్నది. సరిహద్దుల్లోకి చొరబడడం మాని అంతర్గత ప్రాంతాల్లో దాక్కొని దాడులకు తెగబడుతున్నారు. ఉగ్రవాదులకు స్థానికంగా తక్కువ మంది మాత్రమే సహకారం అందిస్తున్నట్లుగా సైన్యం వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లో 119 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారని నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో 79 మంది పీర్ పంజాల్‌లో ఉన్నారు. 18 మంది స్థానికులు, 61 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు ఉన్నట్లు అంచనా. పీర్ పంజాల్‌కు దక్షిణాన 40 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇందులో 34 మంది పాకిస్థానీలు కాగా.. ఆరుగురు స్థానిక ఉగ్రవాదులు ఉన్నారు. సమాచారం మేరకు.. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 25 ఉగ్రవాద ఘటనలు రికార్డయ్యాయి. ఈ ఘటనల్లో 24 మంది జవాన్లు అమరులయ్యారు. గతేడాది ఈ సంఖ్య 27గా ఉన్నది.ఈ ఏడాది 61 మంది ఉగ్రవాదులు హతమవగా.. ఇందులో ఇంటీరియర్‌లో 45 మంది.. నియంత్రణ రేఖ వద్ద 16 మంది మరణించారు. ఇందులో 21 మంది పాక్ ఉగ్రవాదులు ఉన్నారు. ఇక నార్తర్న్ కమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఎంవీ సుచీంద్ర కుమార్ వైట్ నైట్ కార్ప్స్‌ని సందర్శించారు. సైనిక సన్నద్ధతపై సమీక్షించారు. అప్రమత్తంగా ఉంటూ ఉగ్రవాదుల కోసం ఆపరేషన్ ముమ్మరం చేయాలని భద్రతా బలగాలను ఆదేశించారు. ఉగ్రవాదుల ఆచూకీ కోసం సైన్యం ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తూ వస్తోన్నది. ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో వృత్తి నైపుణ్యం, అప్రమత్తత పాటించాలని నార్తర్న్ కమాండ్ చీఫ్ ఆర్మీని కోరినట్లు ఆర్మీ సోషల్ మీడియా ద్వారా పేర్కొంది. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా.. ఆదివారం కిష్త్వార్‌లోని కేష్వాన్ అడవుల్లో ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఆర్మీ స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన జేసీఓ రాకేశ్‌కుమార్ వీరమరణం పొందిన విషయం తెలిసిందే. అలాగే, మరో ముగ్గురు సైనికులు గాయపడ్డారు.

# సోమిరెడ్డిపై అసత్య ప్రచారాలు..పోలీస్ విచారణకు హాజరైన కాకాణి



నెల్లూరు,: మాజీమంత్రి, టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డిపై అసత్య ప్రచారాలపై ముత్తుకూరు పోలీస్‌స్టేషన్‌లో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పోలీస్ విచారణ జరిగింది. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపైఅసత్య ఆరోపణలు, కార్టూన్లను సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై కాకణిపై కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో పది రోజుల క్రితమే విచారణకు హాజరుకావాలని మాజీమంత్రికి కృష్ణపట్నం సర్కిల్ పోలీసులు నోటీసులిచ్చారు. దీంతో బుధవారం ఉదయం ముత్తుకూరు పోలీస్‌స్టేషన్‌కు కాకాణి గోవర్ధన్ విచారణకు హాజరయ్యారు. కృష్ణపట్నం సర్కిల్ సీఐ రవి నాయక్ సమక్షంలో మాజీ మంత్రి విచారణకు హాజరయ్యారు. ఉదయం 11 గంటల 45 నిమిషాలకు పోలీసు విచారణకు కాకాణి హాజరుకాగా.. దాదాపు రెండున్నర గంటల పాటు విచారణ కొనసాగింది. కృష్ణపట్నం సర్కిల్ సీఐ, రవి నాయక్ ముత్తుకూరు ఎస్పై విశ్వనాథ్ రెడ్డి మరో ఇద్దరు పోలీస్ సిబ్బంది విచారణలో పాల్గొన్నారు. విచారణలో దాదాపు 54 ప్రశ్నలను మాజీ మంత్రి కాకాణిని పోలీసులు అడిగారు. అయితే కొన్ని ప్రశ్నలకు మాత్రమే సమాధానం చెప్పి మరి కొన్ని ప్రశ్నలకు కాకణి సరైన సమాధానం చెప్పనట్టు తెలుస్తోంది. అయితే పోలీసు విచారణకు సందర్భంగా పెద్ద సంఖ్యలో తన కార్యకర్తలతో కలిసి కాకాణి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. చివరకు కాకాణి ఒక్కరినే పోలీసులు స్టేషన్‌లోకి అనుమతించారు.కాకాణి గోవర్ధన్ రెడ్డిపై ముత్తుకూరు పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదైన విషయం తెలిసిందే. ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై కాకాణి తానే స్వయంగా సోషల్ మీడియాలో వరుసగా పోస్టులు పెడు తున్నారు. ఈ క్రమంలో కాకాణి అసత్య, అసభ్యకర పోస్టింగ్‌లపై తెలుగుదేశం పార్టీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు కాకాణిపై కేసు నమోదు చేయడంతో పాటు.. విచారణకు రావాల్సిందిగా నోటీసులు అందజే శారు.

# కోచింగ్ సెంటర్లకు కేంద్రం కొత్త మార్గదర్శకాలు



న్యూఢిల్లీ: వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణనిచ్చే కోచింగ్ సెంటర్లు తప్పుడు ప్రకటనలు చేయకూడదని కేంద్రం హెచ్చరించింది. కోచింగ్ కేంద్రాలు చేసే 100 శాతం జాబ్ గ్యారెంటీ, 100 శాతం సెలెక్షన్ వంటి తప్పుడు ప్రకటనలను నియంత్రించేందుకు కేంద్రం నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ విషయంలో కేంద్ర వినియోగదారుల భద్రత సంస్థకు అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. కాగా ఇప్పటివరకు సీసీపీఏ 54 నోటీసులు జారీ చేయగా.. రూ. 54.60 లక్షల జరిమానాలు విధించింది.'విద్యార్థుల నుంచి కోచింగ్ సెంటర్లు ఉద్దేశపూర్వకంగా కొంత సమాచారాన్ని దాచడం తాము గమనించాం. అందుకే కోచింగ్ సెంటర్ల నిర్వహకుల కోసం కొత్తమార్గదర్శకాలను రూపొందించామని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే పేర్కొన్నారు. కోచింగ్ సెంటర్లకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని అయితే ప్రకటనల నాణ్యత వినియోగదారుల హక్కులను దెబ్బతీయకూడదని ఆమె అన్నారు.

కొత్త మార్గదర్శకాల ప్రకారం..

-కోచింగ్ సెంటర్లు అందించే కోర్సులు, వ్యవధికి సంబంధించి తప్పుడు ప్రకటనలు చేయకూడదు. ఉదా: ఫీజు విధానం, వాపస్ పాలసీ, ఎగ్జామ్ ర్యాంకింగ్, జాబ్ గ్యారంటీ, జీతం పెరుగుదల వంటివి

- అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైన తర్వాత వారి రాతపూర్వక అనుమతి లేకుండా కోచింగ్ సెంటర్‌లు అభ్యర్థుల పేర్లు, ఫొటోలు ఉపయోగించకూడదు.

- కోర్సుల గురించి ముఖ్యమైన సమాచారాన్ని బహిర్గతం చేయాలి.

- చాలా మంది యూపీఎస్సీ విద్యార్థులు తమ స్వంతంగా చదవుకొని ప్రిలిమ్స్, మెయిన్స్ క్లియర్ చేస్తారు. కోచింగ్ సెంటర్‌ల నుంచి ఇంటర్వ్యూ మార్గదర్శకాలను మాత్రమే తీసుకుంటారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com